# కల్వరి ప్రేమధార

(ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక)

## మరణము
### ఆయనను
### బంధించియుంచుట
## అసాధ్యము

అపొ.కా 2:24

మార్చి - ఏప్రిల్ 19

విడి ప్రతి వెల రూ. 20/-



ఎడిటర్ :
Dr. యస్. జయపాల్



# కాపరి



**"గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని; మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును".** (యోహాను 10:11)

పాస్టరు అనగా కాపరి! దేవుని మందను కాయు అర్హత గలవానికి దేవుడు చేసిన నామకరణము కాపరి! క్రీస్తు గొఱ్ఱెలకు సంరక్షణ అవసరము! వాటి కొరకు ప్రాణము పెట్టిన మంచి కాపరి మన ప్రభువు! అవి శత్రువు యొక్క వశము నుండి తప్పించబడుటయే గాక, అవి బాగుగా మేపబడవలెననియు, నడిపించబడవలె ననియు, ఎదుగవలెననియు, సంరక్షణ చేయబడవలెననియు కోరుచున్నాడు. ఈ అవసరత నెరుగుటను బట్టియే ఆయన కాపరి వరము నిచ్చియున్నాడు.

ప్రభువు పిల్లలను కాయుట కాపరి విధి! వారు చెదరిపోకుండను, తప్పి పోకుండను బహు జాగరూకత వహించవలెను. తప్పిపోయినచో తిరిగి సమకూర్చుట కాపరి బాధ్యతే! బాధలలో ఆదరించుటయు, శ్రమలలో వారితో పాలివారగుటయు, నిర్లక్ష్యముగా లోకానుసారముగా నడుచుకొనువారిని హెచ్చరించుటయు, లెక్క అప్పగింపవలసిన వానివలె వారి ఆత్మలను కాయుటయు కాపరి యొక్క పరిచర్యయై యున్నది.

కాపరి యొక్క పని ముఖ్యముగా ఆంతరంగికముగా అనగా బహిరంగ దృష్టిని ఆకర్షించనిదై యుండును. అతడు గొప్ప స్థానమును వహించినవాడుగా గాని, ప్రఖ్యాత ప్రసంగీకుని వలె గాని ఉండనవసరము లేదు. కాపరి పరిచర్య పరిమితి లేనిది! అటువంటి వ్యక్తి దేవుని ప్రజలకు ఎంత అవసరము? సంతోషించు వారితో సంతోషించుచు, దుఃఖించువారితో దుఃఖపడుచు, వారి యావద్బాధలో బాధనొందుచు, వారి అవసరతలలోను, సమస్యలలోను దేవుని మనస్సుకు సరిపడు సలహాల నొసంగు కాపరి దేవుని గొఱ్ఱెలకు ఎంత అవసరము? మనము మన కాపరులను బట్టి కృతజ్ఞత కలిగియున్నామా? వారు లేనిచో దేవుని సంఘము యొక్క పరిస్థితి ఎట్లుండును?

శత్రువు పైబడినపుడు కలిగిన నిస్సహాయ స్థితి, బలహీనుల నిర్లక్ష్యము, తప్పిపోయినవారు లేకుండుట, తిరుగుబాటు చేయువారు హెచ్చరింపబడకుండుట మొదలగునవి సంఘములో కనబడినప్పుడు కాపరి లేకుండినచో దాని స్థితి ఎట్లుండును? క్రీస్తు యొక్క అమూల్యమైన వరముగా నీయబడిన కాపరి ఎక్కువగా గుర్తింపబడి, వాడబడుటకై ఆయన కొరకు ప్రార్థించవలెను. **- ఎడిటర్**

# కల్వరి ప్రేమధార

ఎడిటర్: యన్.జయపాల్ — మార్చి - ఏప్రియల్ 2019

కల్వరి 35 {ఈ పత్రిక ఉచితం కాదు, కనీస వార్షిక విరాళము రూ.120/-; ప్యాకింగ్ & పోస్టేజి రూ.30/- అదనం!} ధార 2

## ముఖాముఖి

ప్రభువునందు ప్రియులైన 'కల్వరి ప్రేమధార' పాఠకులకు, శ్రేయోభిలాషులకు క్రీస్తు నామమున శుభమని చెప్పి వ్రాయుట!

లెంట్ ఆచరించవచ్చా? ఆచరించకూడదా? అనే ప్రశ్నకు-ఆచారంగా ఆచరించవలసిన అవసరం లేదు. అయితే క్రీస్తు సిలువ-మరణ-పునరుత్థానము లను ధ్యానిస్తూ, ప్రార్థిస్తూ; ఆయన ప్రేమను జ్ఞాపకము చేసికొనుటకు ఈ సీజన్‌ను వాడటములో తప్పేమీ లేదు. అక్షరానుసారముగా కాక ఆత్మానుసారముగా జీవిద్దాం!

"బల్యర్పణచేత నాతో నిబంధన చేసుకొనిన నా భక్తులను నా యొద్దకు సమకూర్చుడి" (కీర్తన 50:5) అనే వాగ్దానము ప్రకారము 2016వ సంవత్సరము నుండి ఆంధ్ర, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, డిల్లీ, పంజాబ్ రాష్ట్రాలు; దుబాయ్ మొదలగు ప్రాంతాలలో ఇప్పటికి ఇంచుమించు 210 గెట్-టుగె దర్లు జరిపించి; 'కల్వరి దర్శనం' కార్యక్రమాల ద్వారా రక్షించబడి, మేలు పొందిన వారిని సమకూర్చి బల పరచుటకు ప్రభువు సహాయము చేసెను.

ఇప్పుడు మొదటిసారిగా మార్చి 23న USAలోని కాలిఫోర్నియాలో, అలాగే మార్చి 30న శాన్ ఫ్రాన్సిస్‌కోలో గెట్-టుగెదర్ల ఏర్పాటుకు సిద్ధపడుచున్నాము, ప్రార్థించండి!

2009వ సంవత్సరము నుండి ఇంచుమించు 100 ఉజ్జీవ సభలను జరిపించుటకును; ఈ సంవత్సరంలో జనవరిలో విజయవాడ, ఫిబ్రవరిలో తాడేపల్లి గూడెంలో సభలు ఏర్పాటు చేయుటకు ప్రభువు కృప నిచ్చెను. ప్రభువు చిత్తమైతే రానున్న దినాలలో అనేక స్థలాల్లో మరల ఉజ్జీవ సభలు జరిపించుటకు ప్రార్థిస్తున్నాము! మీరును ప్రార్థించండి!

ఈ నెలలో జరిగే ఎన్నికలలో ప్రభువు కోరుకొన్న వారు ఎన్నుకొనబడునట్లు ప్రార్థిద్దాం! - ఎడిటర్

Vol-XXII ISS-II

Mar-Apr 2019 R.N.I. No.69868/98

## ఈ సంచికలో....


- ★ నీ ప్రియుని విశేషమేమి?
- ★ యెహోషువ గ్రంథము
- ★ బైబిలునందు ఏమేమున్నవి?
- ★ యేసు రక్తం
- ★ తాజ్‌మహల్
- ★ లంచము పుచ్చుకొనకుము
- ★ దేవుడు ప్రేమయైయున్నాడు
- ★ ఏడు బూరలు
- ★ పరస్పర ప్రేమ
- ★ నేను – నా బైబిలు
- ★ నాయకుడా! – సేవకుడా!!
- ★ కల్వరి ప్రచురణలు
- ★ నీవు హింసించుచున్న యేసును!
- ★ సిలువ యుద్ధం అంటే ప్రార్థన
- ★ దేవుని గద్దింపు
- ★ ఓ మరణమా! నీ ముల్లెక్కడ?
- ★ మగ్దలేనే మరియ
- ★ ప్రార్థించండి! పాలిభాగస్థులవ్వండి!

ఇంకా...ఇంకా...ఎన్నెన్నో....


*Our Only Address:*

**JAYAPAUL FOUNDATIONS**
**29, NEW COLONY ROAD,**
**VELACHERY,**
**CHENNAI-600 042.**

Phone : 044-2243 4787
Cell : (0) 98847 07779,
(0) 89 39 39 39 39
E-mail : Enquiry@jayapaul.com
Website : www.jayapaul.org

# నీ ప్రియుని విశేషమేమి?



“వేరు ప్రియుని కన్న నీ ప్రియుని విశేషమేమి? నా ప్రియుడు ధవళ వర్ణుడు, రత్న వర్ణుడు. పదివేల మంది పురుషులలో అతని గుర్తింపవచ్చును” (పరమ 5:9,10).

వేరు ప్రియుని కన్న నీ ప్రియుని విశేషమేమి? ఇతర దేవుళ్ళ కంటె నీ దేవుని విశేషమేమి? అని మనలను అనేకులు ప్రశ్నించుట తెలిసిన విషయమే! యేసు ప్రభువులోని గొప్పతనము ఏమిటి? ఆయన దేవుళ్ళలో ఒకడు కాడా? అని ఇతరులు మనలను ప్రశ్నించినపుడు మనమేమి ఉత్తరమిచ్చుచున్నాము! నా ప్రియుడు ధవళ వర్ణుడు, రత్న వర్ణుడు; పదివేల మందిలో శ్రేష్ఠుడని మనము చెప్పగలుగుచున్నామా?

ఆయన ధవళ వర్ణుడు. ధవళము అంటే తెలుపు. తెలుపు పరిశుద్ధతకు గుర్తు! అవును, మన ప్రభువు పరిశుద్ధుడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములు లేనివాడు. జన్మ పాపము లేనివాడు, కర్మ పాపము చేయనివాడు. కన్య గర్భమున పరిశుద్ధాత్మ శక్తి వలన ఉద్భవించిన క్రీస్తు పరిశుద్ధుడై జీవించెను.

“సమస్త విషయములలోను మన వలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా యుండెను” (హెబ్రీ 4:15). “నా యందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును?” (యోహాను 8:46) అని ప్రశ్నించెను. క్రీస్తును తీర్పు తీర్చిన పిలాతుచే ‘ఈయన యందు నాకు ఏ దోషమును కనబడలేదని’ సాక్ష్యమివ్వబడినవాడు (యోహాను 19:4). నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక, మీరును పరిశుద్ధులై యుండుడని సెలవిచ్చినవాడు (1 పేతురు 1:14). అవును, మన దేవుడు పరిశుద్ధుడు!

రెండవదిగా ఆయన రత్న వర్ణుడు! రత్న వర్ణము అనగా ఎరుపు. ఎరుపు రక్తానికి, ప్రేమకు గుర్తుగా యున్నది. అవును, దేవుడు ప్రేమయై యున్నాడు (1 యోహాను 4:8). ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనమాయనను ప్రేమించుచున్నాము. మనమింకనూ శత్రువులమై యుండగానే మనలను ఆయన ప్రేమించెను. ఆయన మన నిమిత్తము ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ

ఎట్టిదని తెలుసుకొనుచున్నాము (1 యోహాను 3:16). ప్రేమ, పరిశుద్ధతలు కలిగిన వాడే దేవుడు, ఆయనే మన క్రీస్తు!

"లేత మొక్కవలెను, ఎండిన భూమిలో మొలిచిన మొక్కవలెను అతడు ఆయన యెదుట పెరిగెను. అతనికి సురూపమైనను, సొగసైనను లేదు. మనమతని చూచి, అపేక్షించునట్లుగా అతనియందు సురూపము లేదు. అతడు తృణీకరింపబడిన వాడును ఆయెను. మనుష్యుల వలన విసర్జింపబడిన వాడును, వ్యసనాక్రాంతుడు గాను, వ్యాధి ననుభవించిన వాడుగాను, మనుష్యులు చూడనొల్లని వాడుగాను ఉండెను. అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నిక చేయక పోతిమి" (యెషయా 53:2,3). ఎంతో సుందరుడును, పదివేలలో శ్రేష్ఠుడైన మన ప్రభువు సురూపమైనను, సొగసైనను లేనివాడుగా, తృణీకరించబడిన వాడుగా మనుష్యులు చూడనొల్లనివాడుగా ఎందుకాయెను?

ప్రియ పాఠకా! నీవు ఎప్పుడైనా దీనిని యోచించితివా? మన దోషములను, పాపములను గొల్గొతా వరకు మోసుకొనిపోయిన దేవుని గొఱ్ఱెపిల్లయైన క్రీస్తు సురూపమైనను, సొగసైనను లేనివానిగా మారిపోయెను. "మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను, మన దోషములను బట్టి నలుగగొట్టబడెను; మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను, అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:5) అను ప్రవచనము నెరవేరునట్లు సైనికులు కొరడాలతో ఆయన వీపు మీద ఒకటి తక్కువ నలభై దెబ్బలు కొట్టినప్పుడు ఆయన వీపంతయు నలిగిపోయెను. అది నాగలితో దున్నినట్టాయెను (కీర్తన 129:3). ఆయన గడ్డము ప్రక్కలు పీకి, ఆయన ముఖము మీద ఉమ్మివేసి, పిడిగుద్దులు గుద్దగా; సుందరుడైన క్రీస్తు సొగసైనను, సురూపమైనను లేనివాడుగా ఆయెను. నీ కొరకు ఇంతగా శ్రమనొందిన ఈ ప్రభువు ప్రేమను నీవెన్నడైనను గుర్తించితివా?

యేసు ప్రభువు భారమైన కొయ్య సిలువను యెరూషలేము వీధుల ద్వారా మోయుచు, గొల్గొతా కొండ వరకు చేరగా; ఆయన కాళ్ళు చేతులను ఆ కొయ్య సిలువకు కొట్టిరి. సిలువలో వ్రేలాడుచున్న యేసయ్యను చూచి, ఆ మార్గమున పోవువారు తలలూపుచు 'వీడు ఇతరులను రక్షించెను, తన్ను తాను రక్షించుకొనలేడని' అపహసించిరి (మార్కు 15:31).

ఆలాగు క్రీస్తు తృణీకరింపబడిన వానిగాను, మనుష్యులు చూడనొల్లని వానిగాను ఆయెను. కాని ఇదెవరి కొరకు? మన కొరకే! నేడును జీవించుచున్న నీ కొరకు, నా కొరకే! వర్తమాన భూత భవిష్యత్తు కాలములలో నున్న సకల మానవ జాతి కొరకు ఒకేసారి ప్రాయశ్చిత్త బలిగా క్రీస్తు సిలువలో మరణించెను.

'అయినను నశించుచున్న వారికి సిలువను గూర్చిన సువార్త వెఱ్ఱితనము గాని, రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి' (1 కొరింథీ 1:18).

ఒకసారి ఒక చిత్రకారుడు యేసుక్రీస్తు యొక్క సంపూర్ణతను తెలియజేయు చిత్ర పటమును చిత్రించాలని ఆశించి; పరమగీతములోను, ప్రకటన గ్రంథములోను, బైబిల్లోని ఆయా భాగములలోను వివరించబడిన దేవుని సంపూర్ణతను మహిమైశ్వర్య మును, ప్రసన్నతను చిత్రించుటకు ఒక ఎత్తయిన మేడ మీదకు వెళ్ళి కొన్ని నెలలుగా ఆ పనిలో నిమగ్నుడాయెను. నిలువెత్తు దేవుని స్వరూపమును చిత్రిస్తూ; పాదముల మట్టుకు దిగుచున్న తెల్లని వస్త్రమును, నడుముకు బంగారు దట్టిని చిత్రించెను. తల వెండ్రుకలను తెల్లని ఉన్నిని పోలినవిగాను, పాదములు మెరయుచున్న బంగారముతో సమానముగాను చిత్రించెను. అలాగే అగ్నిజ్వాలల వంటి నేత్రములు, మహా తేజస్సుతో ప్రకాశించుచున్న ముఖమును చిత్రించెను (ప్రకటన 1:13-16).

ఈ చిత్ర పటమును తదేకంగా చూస్తూ, తన్మయుడైన ఆ చిత్రకారుడు వెనక్కి నడుస్తూ పిట్టగోడ లేని ఆ మిద్దె అంచునకు చేరెను. దూరమునకు అతి మనోహరంగా కనిపించే ఆ పటంపై దృష్టియుంచిన చిత్రకారుడు మరొక అడుగు వెనక్కు వెళ్ళుటకు కాలు ఎత్తగా, ఆ క్షణంలో మేడ పైకి వచ్చిన మిత్రుడొకడు ప్రమాదమును గ్రహించి; అక్కడ ఉన్న ఎఱ్ఱ పెయింట్‌ను తీసుకొని దేవుని మహిమను చూపించే ఆ చిత్ర పటముపై చిమ్మెను.

అంతే, ఒక అడుగు వెనక్కు వెళ్ళుటకు కాలు ఎత్తిన ఆ చిత్రకారుడు, 'ప్రభువా' అంటూ ముందుకు పరుగెత్తెను. కాని, అప్పటికే ఆ ఎఱ్ఱ పెయింట్ ఆ చిత్ర పటము నిండా చిమ్మబడి; ఆ పటము రూపమైనను, సొగసైనను లేనిదిగా మారిపోయెను. కోపముతో ఆ చిత్రకారుడు తన మిత్రునితో ఎందుకిలా చేసావ్? అనగా ఆ మిత్రుడు సౌమ్యముగా, 'నీ కొరకే! ఇందాక నీవు వెనక్కు వెళ్ళుటకు కాలు ఎత్తితివి, నీవు ఈ మేడ అంచున ఉన్నందున, నీవు ఎత్తిన కాలు మోపుటకు ఆధారము లేనందున, ఒక్క క్షణము ఆలస్యమైతే నీవు మిద్దె మీద నుండి తలక్రిందులుగా వెనక్కి పడి మరణించి యుందువు. కాని, ఈ ఎఱ్ఱ రంగు ఈ చిత్ర పటముపై చిమ్మినందున నీవు ముందుకు పరుగెత్తి, నీ ప్రాణము రక్షించుకొంటివి. నీ ప్రాణము రక్షించబడుటకై ఈ చిత్రము రూపమైనను, సొగసైనను లేనిదాయెను' అనెను.

అవును, ప్రియులారా! మనలను రక్షించుటకై అతి సుందరుడును, అతి మనోహరుడునైన; ధవళ వర్ణుడు, రత్న వర్ణుడునైన మన ప్రభువు - సొగసైనను, సురూపమైనను లేనివాడై; తృణీకరింపబడి, ఎన్నిక లేనివాడాయెను. ఈ సత్యమును గుర్తించిన మనము నా ప్రియుడు పదివేలలో శ్రేష్ఠుడని చెప్పక మానగలమా?

- యన్. జయపాల్

# యెహోషువ గ్రంథము

| | | | |
|---|---|---|---|
| గ్రంథకర్త | : యెహోషువ | అధ్యాయములు | : 24 |
| కాలము | : ఇంచుమించు క్రీ.పూ. 14వ శతాబ్దము | వచనములు | : 657 |
| ముఖ్యాంశము | : స్వాధీనపరచుకొనుట | ముఖ్య వచనములు | : 1:8; 11:23 |

**గ్రంథ విభజన**

| | | |
|---|---|---|
| 1 - 12 | అధ్యాయములు | : ఇశ్రాయేలీయులు పోరాటములతో కనానులో ప్రవేశించుట |
| 13 - 22 | అధ్యాయములు | : భూమిని విభజించి, గోత్రముల వారీగా పంచుట |
| 23 - 24 | అధ్యాయములు | : యెహోషువ చివరి సందేశము |

యెహోషువ అనగా 'రక్షణ' అని అర్థము! యేసు గ్రీకు నామము, యెహోషువ అను హెబ్రీ నామము రెండూ ఒకటే! యెహోషువ అనగా 'యెహోవా రక్షణ' అనే అర్థము కూడా కలదు. యెహోషువ ఎఫ్రాయిము గోత్రము వాడు (సంఖ్యా 13:8). మోషే పనివాడిగా నలభై సంవత్సరములు నమ్మకముగా అరణ్యములో ఉన్నాడు (నిర్గమ 24:13). వేగు చూచుటకు వెళ్ళిన పండ్రెండు మందిలో ఒకడు (సంఖ్యా 13:8).

యెహోషువ నాయకుడైనప్పుడు ఇంచుమించు 80 సంవత్సరముల వాడు. కనాను కొరకు ఆరు సంవత్సరములు పోరాడాడు. 25 సంవత్సరములు గోత్రాలకు స్థలాలను పంచిపెట్టాడు. తన ఇంటివారితో పాటు దేవుని సేవించి, 110 సంవత్సరముల వయస్సప్పుడు మరణించి, ప్రభువు సన్నిధికి వెళ్ళాడు.

యెహోషువ నాయకత్వములో ఇశ్రాయేలీయులు పోరాడి, జయించి కనానును స్వతంత్రించుకోవలసి యున్నది. మోషే ప్రారంభించిన దానిని యెహోషువ పూర్తి చేసెను. అలాగే ధర్మశాస్త్రము గురిపెట్టిన దానిని యేసుక్రీస్తు సంపూర్ణము చేసెను. ఈ గ్రంథములో యేసుక్రీస్తు రక్షణ కర్తగాను, దానిని కొనసాగించువాడు గాను ఉన్నాడు.

ఇందులోని ప్రధాన అంశము–దేవుని విశ్వాస్యత, ఆయన వాగ్దానముల నెరవేర్పు! ఇందులోని యుద్ధములు ఆధ్యాత్మిక పోరాటములకు గుర్తు! అంతవరకు దేవుడు ధర్మశాస్త్రము ద్వారా మాట్లాడుచున్నాడు. నేటివరకు దేవుడు అధికముగా వాక్యము ద్వారా మాట్లాడుటకే ఇష్టపడుచున్నాడు.

ఇశ్రాయేలీయులు కనాను చేరాలంటే యొర్దాను దాటాలి! యొర్దాను క్రీస్తు మరణ, పునరుత్థానములకు గుర్తు! ప్రభువైన క్రీస్తు ద్వారానే తప్ప పరమ కనాను చేరుటకు మరియొక మార్గము లేదు. యెహోషువ గ్రంథమునకు, ఎఫెసీ పత్రికకు దగ్గర సంబంధమున్నది. యెహోషువ గ్రంథము యుద్ధములతో, పోరాటములతో నిండియున్నట్లే; ఎఫెసీ గ్రంథములో ఆధ్యాత్మిక పోరాటముల గురించి, జయము అనుగ్రహించు క్రీస్తును గురించి వ్రాయబడి యున్నది. – యస్. జయపాల్

# బైబిలునందు ఏమేమున్నవి?



- ☞ బైబిలునందు సృష్టి ఎలా ప్రారంభమైనదో యున్నది.
- ☞ మొదటి మానవుడు ఎలా సృష్టించబడెనో యున్నది.
- ☞ లోకంలోనికి పాపము ఎలా ప్రవేశించినదో యున్నది.
- ☞ పాపపు భయంకరత్వమును బైబిలు తెలియజేయుచున్నది.
- ☞ యేసుక్రీస్తు (దేవుడు) ఎవరో బైబిలు తెలియజేయుచున్నది.
- ☞ దేవుడు మానవుని ఎంతగా ప్రేమించెనో బైబిలు తెలియజేయుచున్నది.
- ☞ దేవుడు ఆశించినట్లు మనం ఎలా జీవించాలో బైబిలు తెలియజేయుచున్నది.
- ☞ యేసుక్రీస్తు మరణ పునరుత్థానములను బైబిలు తెలియజేయుచున్నది.
- ☞ యేసుక్రీస్తు రెండవ రాకడను బైబిలు తెలియజేయుచున్నది.
- ☞ మానవుడు చనిపోయిన తరువాత ఏమి జరుగునో తెలియజేయుచున్నది.
- ☞ పరలోకం, నరకం అనగా ఏమిటో బైబిలు తెలియజేయుచున్నది.
- ☞ ఈ ప్రపంచం ఏలాగు అంతమగునో బైబిలు తెలియజేయుచున్నది.
- ☞ రారాజుగా యేసు రానైయున్నాడని బైబిలు తెలియజేయుచున్నది.
- ☞ అంతేకాదు, బైబిలులో చరిత్ర, జ్ఞానం, ఆరోగ్య సూత్రములు, కట్టడలు, సామూహిక జీవితం ఇంకా ఎన్నో విషయములు; చెప్పాలంటే, సమస్త జ్ఞాన సంపద బైబిలునందు ఇమిడియున్నది.

# బైబిలు మనకేమి చేయును?

- ☞ బైబిలు పాపమును బయలుపరచి, ఒప్పింపజేయును.
- ☞ పాప కలుషము నుండి విడుదల పొందు మార్గమును చూపును.
- ☞ ఆధ్యాత్మిక భక్తిని, శక్తిని జనింపజేయును.
- ☞ ప్రతి దినము మనము ఎలా నడుచుకోవాలో తెలియజేయును.
- ☞ జయ జీవితమును జీవించుటకు సహాయము చేయును.
- ☞ మన జీవితములను ఫలవంతము చేయును.
- ☞ దేవుని చిత్తానుసారముగా ప్రార్థించుట నేర్పును.

– యన్. జయపాల్


## ఈ పత్రిక ఉచితం కాదు!

మీరు 'కల్వరి ప్రేమధార' అనే ఈ ద్విమాస పత్రిక చందా చెల్లించారా?
లేనియెడల దయచేసి మీ వార్షిక చందాను, బకాయిలను
ఈ రోజే యం.ఓ. చేసి లేక ఆన్‌లైన్‌లో పంపి, పత్రికాభివృద్ధికి తోడ్పడండి!

మా చిరునామా : Dr. N. జయపాల్, 29, న్యూ కాలనీ రోడ్, వేలచ్చేరి, చెన్నై-600 042.

వర్తమానం!

# యేసు రక్తం

యేసుక్రీస్తు రక్తము సిలువపై చిందించబడినది. అది పవిత్రమైనది, పవిత్రులనుగా చేయునది. జన్మ పాపము నుండి, కర్మ పాపము నుండి విడుదల ఇచ్చేది యేసు రక్తం! సర్వలోకంలో ఉన్నవారందరి కొరకు చిందించబడిన రక్తం ఇది! ఆది అపొస్తలులు, ప్రభువు యొక్క శిష్యులు మరియు ఆనాటి సంఘము యేసు రక్తములో ఉన్న శక్తి ద్వారా సువార్తను బహు బలంగా ప్రకటించారు. పౌలుకు కూడా ప్రభువు ప్రత్యక్షమై సిలువ దర్శనం ద్వారా బయలుపరచబడినప్పుడు; అతడు పరిశుద్ధాత్మతో నింపబడినవాడై, బహు బలంగా ఆయన రక్తము ద్వారా కలుగు విమోచనను, పాప క్షమాపణను గూర్చి ప్రకటించాడు.

వీరంతా యేసు రక్తము ద్వారా వచ్చిన ఆ గొప్ప అధికారంతో బోధించారు. గనుకనే భూమిని తలక్రిందులుగా చేసారు. మనమును అట్టి కృపను, అపొస్తలత్వమును పొంది; ముందుకు సాగిపోతూ సిలువ దర్శనంను ఆయనను యెరుగనివారి యొద్దకు తీసుకెళ్ళాలి! అందుకొరకై ఎన్ని శ్రమలు వచ్చినను, ఆటంకములు కలిగినను; ఎదిరింపులు, బెదిరింపులను సహితము లెక్క చేయక ఆయన పనిలో ముందుకు సాగాలి!

ఇహలోక శ్రమలు ఏపాటివి? యేసు రక్తము ద్వారా మనము జయ జీవితము జీవించగలము! సిలువలో యేసుప్రభువు 'నా ఆత్మను నీ చేతికి అప్పగిస్తున్నాను' అన్నాడు. నీవు ఈ లోకంలో నీ ఆత్మను దేవునికి అప్పగిస్తున్నావా? ఈ లోకంలో మనం కేవలం యాత్రికులం, ప్రయాణికులం! మన పౌరస్థితి పరలోకమందున్నది. గనుక పరలోక రాజ్యమే మన గురిగా కలిగి ఆయన కొరకు జీవిస్తే, ఇహలోక శ్రమలకు భయపడకుండా ఆయన పనిని తుదముట్టిస్తే; ఒక సమయము వచ్చినప్పుడు మనము ఆయన చెంత చేరి నిత్యము, యుగయుగాలు, నిరంతరం ఆయనతో పాటు మనము జీవిస్తాము! అందుకే మొదటిగా ఆయన రాజ్యాన్ని నీతిని వెదకు, ఆయన రక్తము ద్వారా జయముతో ముందుకు సాగు!

ఆయన రక్తము ద్వారా మనకు అధికారం ఇవ్వబడింది. ఆయన రక్తము ద్వారా ఆయనకు సమీపంగా ఉన్నాము! దేనికిని భయపడవలసిన, దిగులు చెందవలసిన అవసరము మనకు లేదు. ఎట్టి పరిస్థితులు ఎదురైనా మనము ఆయనకు మొఱ్ఱపెట్టినప్పుడు ఆయన మన మొఱ్ఱలను ఆలకించి విడుదల దయచేయును.

దావీదు సింహాసనము వదిలి, అరణ్యములో పారిపోవలసిన పరిస్థితి వచ్చినది. తన స్వంత కుమారుడైన అబ్షాలోము తనపై తిరుగుబాటు చేసినప్పుడు, అహీతోపెలు

వంటి వ్యక్తుల ఆలోచనలు తనకు విరోధంగా మారినప్పుడు కుటుంబము చెల్లా చెదరైపోయింది. ఎంతో వేదనలో అలసిన శరీరంతో ఉన్నప్పటికిని దావీదు, అహీతోపెలు ఆలోచన చెదరగొట్టమని ప్రార్థించాడు. ఆ ప్రార్థన దేవుడు ఆలకించి, అతని పరిస్థితుల నుండి కాపాడి, తిరిగి సింహాసనము పొందేలా చేసాడు.

మనకు ఎదురైనవారు ఎంత కౄరంగా, బలంగా ఉన్నట్లు కనిపించినా ఆయన శక్తి ముందు అవేవీ మనలను హాని చేయలేవు. శత్రు బలమంతటి మీద ఆయన మనకు అధికారము యిచ్చియున్నాడు. దయ్యములను వెళ్ళగొట్టడానికి, పాములను త్రేళ్ళను ఎత్తి పట్టుకోవడానికి కూడా మనకు అధికారము యివ్వబడింది. ఏదియు ఎంత మాత్రమును మనకు హాని చేయలేవు. ఆయన రక్తము అంటేనే దయ్యములకు వణకు పుడుతుంది.

పిలిచిన దేవుడు నమ్మదగినవాడు. ఆయన అబ్రాహామును పిలిచి అతనిని శపించినవారు శపించబడతారు అని వాగ్దానమిచ్చాడు. ఇంత గొప్ప ప్రభువు, ఆయనిచ్చిన వాగ్దానములు, ఆయన చిందించిన రక్తము మనకుండగా మనమును ధైర్యమును, నిరీక్షణ వలని ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టువారమై యుందాం!

మన మాటలు మన స్థితిని, మనము కలిగియున్న ఉన్న విశ్వాసాన్ని వెల్లడి చేస్తాయి! విశ్వాసిగా నీవున్నప్పుడు, యేసు వైపు చూస్తూ ఆయనను బట్టి మాట్లాడటం అలవరచుకో! జీవము గల ఆయన మాటలు ఏమి పలుకుతున్నావో అవే జరుగుతాయి! యోబు జీవితంలో ఎన్నెన్నో విపత్తులు, ఆపదలు కలిగి; తన శరీరమంతా పాడైపోయినప్పటికి; నా విమోచకుడు సజీవుడు అని గుర్తించాడు! గనుకనే నిరీక్షణ కోల్పోక, దానికి తగిన మెప్పును, బహుమానాన్ని, రెండింతల ఆశీర్వాదాన్ని పొందగలిగాడు.

ఆయన రక్తము మనకు ఎంతో కాపుదలను యిస్తుంది. చీకటి శక్తుల ప్రభావము నుండి, నరక శక్తుల నుండి, వ్యాధి భయముల నుండి, అనారోగ్యముల నుండి కాపాడగలిగినది యేసు రక్తము! ఆ యేసు రక్తమును నీవు ధ్యానిస్తే నీ జీవితంలో విడుదలను, అద్భుతములను చూడగలవు! సాతానుడు నీ విశ్వాసమును పాడుచేయకుండా ఉండాలంటే, నీకున్న బలమును తీయకుండా ఉండాలంటే ఎల్లప్పుడూ ఆయన రక్తపు కంచె కొరకు ప్రార్థించు! నీ నుండి ఏదైనా, ఎవరైనా ఒకవేళ దొంగిలిస్తారేమో గాని, యేసు రక్తము నుండి నిన్ను ఎవ్వరూ దొంగిలించలేరు. ఆయన రక్తము నీ విశ్వాసమును కాపాడుతుంది. ఆయన రక్తమే నీ బలముగా ఉంటుంది.

– శ్రీమతి సులోచన పాల్

మీకు తెలుసా?

# తాజ్ మహల్



✦ షాజహాన్ చక్రవర్తి తాను ఎంతగానో ప్రేమించిన తన భార్య ముంతాజ్ చనిపోయినప్పుడు బహుగా దుఃఖించి, ఆమె పట్ల తనకు గల ప్రేమను బయలు పరచుటకు ఏదైనా ఒక గొప్ప పని చేయాలని ఆశించెను.

✦ గనుక ఆమె సమాధిని ఇరవై వేల మంది నిపుణత కలిగిన పనివారితో, ఇరవై రెండు సంవత్సరములు, నలభై కోట్ల రూపాయల వ్యయముతో, పాలరాతితో కట్టించెను.

✦ అటువంటిది మరొకటి ఉండకూడదని తలంచి, ఆ కట్టడమును కట్టిన నిపుణు లకు పారితోషికము నిచ్చి, వారు మరల అటువంటి నైపుణ్యతను ఉపయోగించ కుండునట్లు వారి బొటన వ్రేలులను నరికించెనట!

✦ అతి సుందరమైన తాజ్ మహల్ నేటికీ ప్రపంచములోని అద్భుతములలో ఒకటిగా ఉన్నది.

✦ అయితే మనలను ప్రేమించిన దేవుడు మనం మరణించిన తరువాత మన సమాధులను కట్టదలచుకోలేదు గాని; మన పాపములలో మనము చనిపోకుండు నిమిత్తము తన అద్వితీయ కుమారుని ఈ లోకములోనికి పంపెను.

✦ లోక పాపములను మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్లగా ఈ లోకమునకు అరుదెంచిన యేసుక్రీస్తు ముప్పై మూడున్నర సంవత్సరములు జీవించి; కల్వరి కొండపై కర్కశమైన బాధలు అనుభవించి, సిలువలో మరణించి, పాతిపెట్టబడి; మూడవ దినమున పునరుత్థానుడై తిరిగి లేచుట అద్భుతములన్నిటికి మించిన అద్భుతము!

✦ నేను వెళ్ళి మీకు నివాస స్థలములను సిద్ధపరచి, నేనుండు స్థలమున మీరును ఉండులాగున మరల వచ్చి మిమ్మును తీసుకొని వెళ్ళెదనని ప్రభువు చెప్పెను.

✦ ఆయన మన కొరకు సిద్ధపరచు ఆ పరలోక పట్టణము శుద్ధ సువర్ణమై, స్వచ్ఛమైన స్ఫటికమును పోలినది; నానావిధ రత్నములతో అలంకరించబడినది.

✦ అద్భుతమైన ఈ పరలోక పట్టణము దేనితోను పోల్చలేని, దేనికీ సాటిలేని అద్భుతాలను మించిన అద్భుతము (ప్రకటన 21:10-27 చదవండి!). మరి నిరంతరమైన ఆ అద్భుత పరలోక రాజ్యమును మన కొరకు సిద్ధపరచిన క్రీస్తు ప్రేమను గుర్తించారా?

– ఎడిటర్

హెచ్చరిక:

# లంచం పుచ్చుకొనకుము!

**"నీతిని అనుసరించి నడచుచు, యథార్థముగా మాటలాడుచు, నిర్బంధన వలన వచ్చు లాభమును ఉపేక్షించుచు; లంచము పుచ్చుకొనకుండ తన చేతులను మలుపుకొని, హత్యయను మాట వినకుండ చెవులు మూసికొని, చెడుతనము చూడకుండ కన్నులు మూసికొనువాడు ఉన్నత స్థలమున నివసించును".**

(యెషయా 33:15)

ప్రతి సగటు మనిషి లంచం అనే జాఢ్యం వలన బాధింపబడుతున్నాడు. ఉద్యోగం కోసం లంచం, పోలీసుల నుండి రక్షణ కొరకు లంచం, అధిక సంపాదన కొరకు లంచం; కోటాలు, రేషన్ల పర్మిట్ల కొరకు లంచం; అన్నివిధాలా, అన్ని దశల్లోను లంచం వ్యాపించిపోయింది. లంచం అనేది ఒక సామాన్య విషయంగా, 'మామూలు' అన్నట్లుగా మారిపోయింది. ఎక్కువమంది ఇది బ్రతకడానికి ఒక మార్గంగాను, బ్రతుకు దెరువుగాను భావిస్తున్నారు. ఇలాంటి స్థితిలో ఒక క్రైస్తవుడు ఈ లంచం ప్రపంచంలో ఎలా గడపాలి?

విశ్వాసులమైన మనము లంచము పుచ్చుకొనకూడదు, లంచము ఇవ్వకూడదు. మన పనులు త్వరగా జరుగుటకు లంచము మార్గము కాదు గాని, యేసు ప్రభువు పాదముల దగ్గర మొఱ్ఱపెట్టినచో ఆయన తన సహాయముతో మన పనులన్నియు జరిగించును.

- ☛ లంచం తీసుకొని, న్యాయాన్ని తలక్రిందులు చేయరాదు. (సామెతలు 17:23)
- ☛ లంచం తీసుకొని, కళ్ళకు గ్రుడ్డితనం కలుగజేసుకోరాదు. (నిర్గమ 23:8)
- ☛ లంచగొండుల నివాసాలు కాలిపోతాయి. (యోబు 15:34)
- ☛ పాపులు, రక్తదాహం గల దుష్టుల చేతులు ఎప్పుడూ లంచాలతో నిండి యుంటాయి. వారిని దేవుడు నరకంలోకి ఊడ్చివేస్తాడు. (కీర్తన 26:9,10)
- ☛ నీతిగా బ్రతుకుతూ, సత్యమే పలుకుతూ, దోపిడి సంపాదనను ద్వేషిస్తూ, లంచం అంటే వణకుతూ ఉండేవాడు ఉన్నత స్థలములలో నివసిస్తాడు. (యెషయా 33:15)
- ☛ లంచగొండులు నీతిమంతులను బాధిస్తారు. ద్వారం దగ్గరకొచ్చిన బీదలను తరిమివేస్తారు. (ఆమోసు 5:11)
- ☛ లంచం తీసుకొని తప్పుడు సాక్ష్యం పలుకరాదు.
- ☛ లంచం తీసుకొననప్పుడే గద్దించుటకు, బుద్ధి చెప్పుటకు సాధ్యమగును.
- ☛ తనది కాని వస్తువును అన్యాయముగా తీసుకోవటం కూడా లంచమే!
- ☛ ఎవనిని బాధపెట్టక, మీ జీతములతో తృప్తి పొందియుండుడి (లూకా 3:14).

**- ఎడిటర్**

# దేవుడు ప్రేమయై యున్నాడు!

**"తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమ గలవాడెవడును లేడు".** (యోహాను 15:13)

దేవుడు ప్రేమయై యున్నాడు. దేవుని ప్రేమా స్వభావమును చాలామంది అపార్థము చేసికొందురు. దేవుడు ప్రేమ గలవాడు గనుక సమస్తము ఆహ్లాదకరంగా, సంతోషంగా, అందంగా ఉంటాయి అని అనుకొనుటకు వీలులేదు. దేవుడు ప్రేమా మయుడు గనుక పాపమునకు శిక్షను ఆమోదించడని అనుకొనరాదు. దేవుని పరిశుద్ధత, పాపము శిక్షింపబడవలెనని ఆదేశించుచుండగా; దేవుని ప్రేమ పాపముతో నిండిన మానవునకు విమోచన పథకములను, రక్షణను ఏర్పాటుచేసినది. మానవుడు క్షమాపణ, శుద్ధీకరణ పొందునట్లు దేవుని ప్రేమ యేసుక్రీస్తు సిలువను పొందుపరచినది. దేవుని ప్రేమయే యేసుక్రీస్తును సిలువకు నడిపినది.

దేవుని ప్రేమను ఎవరు కొలువగలరు? ఎవరు వర్ణించగలరు? దేవుడు ప్రేమయై యున్నాడని మన బైబిలు ప్రత్యక్షపరచుచున్నది. **న్యాయమును బోధించుట** అనగా – న్యాయము, ప్రేమతో మిశ్రమము చేయబడిన సత్యాన్ని బోధించుచున్నామని అర్థము! **నీతిని గూర్చి బోధించుచున్నామంటే** – ప్రేమ మీద స్థాపించబడిన నీతిని మనము బోధించుచున్నామని అర్థము! **విమోచనను బోధించుచున్నామంటే** – ప్రేమ వలన అగత్యముగా యివ్వబడి, ప్రేమ ద్వారా సంకల్పించబడి, ప్రేమ ద్వారా పూర్తి చేయబడిన విమోచనమును బోధించుచున్నామని భావము! **పునరుత్థానుడైన క్రీస్తును బోధించుచున్నామంటే** – ప్రేమాద్భుతమును గూర్చి చాటుచున్నామని భావము! **క్రీస్తు రెండవ రాకడను గూర్చి ప్రకటించుచున్నామంటే** – ప్రేమ నెరవేర్పును గూర్చి ప్రకటించుచున్నాము.

ఎంత ఘోర పాపము చేసినను అనగా అది భయంకరమైనది కావచ్చును, సిగ్గుపడేది కావచ్చును! అయినను దేవుడు మనలను ప్రేమించుచున్నాడు. ఒకవేళ మనము నరకమునకు అతి దగ్గరలో నున్నంతటి పాపాత్ములమైనను, దేవుడు నిత్యమైన ప్రేమతో మనలను ప్రేమించుచున్నాడు. దేవుని ప్రేమ లేకపోయినచో, భవిష్యత్తులో మనకెవ్వరికీ రక్షణ అవకాశముండెడిది కాదు! అయితే దేవునికి స్తోత్రము! ఆయన ప్రేమామయుడు, ఎందుకనగా ఆయన పరిశుద్ధుడైన దేవుడు. మన పాపములు మనలను ఆయన నుండి వేరుపరచినది. ఆయన ప్రేమ ద్వారానే మనకు రక్షణ మార్గము కలదు. ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా దేవుని యొద్దకు తిరిగి వెళ్ళు మార్గము కలదు!

**– బిల్లీగ్రేహం**

ప్రకటన సందేశం :

# ఏడు బూరలు

## (గత సంచిక తరువాయి....)

### నాలుగవ బూర

“నాలుగవ దూత బూర ఊదినప్పుడు సూర్య చంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మునట్లును, పగటిలో మూడవ భాగమున సూర్యుడు ప్రకాశింప కుండునట్లును, రాత్రిలో మూడవ భాగమున చంద్ర నక్షత్రములు ప్రకాశింప కుండునట్లును వాటిలో మూడవ భాగము కొట్టబడెను” (ప్రకటన 8:12).

నాలుగవ దూత బూర ఊదినప్పుడు ఆకాశములోని సూర్యుడు ప్రకాశించ కుండా, చంద్ర నక్షత్రములు పనిచేయకుండా పోయెను. మొదటి బూర ఊదినప్పుడు భూమిపై అల్లకల్లోలము, రెండవ బూర ఊదినప్పుడు సముద్రములో అల్లకల్లోలము, మూడవ బూర ఊదినప్పుడు త్రాగునీరు చేదై, అవస్థ పడుతున్న సమయంలో ఇప్పుడు ఆకాశంలో అల్లకల్లోలము ఏర్పడినది.

సూర్య చంద్ర నక్షత్రాదులు ప్రకాశించుట మానినవి; గేలాక్సీ అంతా అల్లకల్లోల మయ్యింది. నక్షత్రాలు వాటి పరిధిలో తిరుగుట మానివేసినవి. సోలార్ పవర్ లేదు. శాటిలైట్‌లు పనిచేయలేదు. ఇక చూడండి, మానవుని అవస్థ! దేశమంతా చీకటిమయము కాగా; శాటిలైట్‌ల ద్వారా పనిచేసే రేడియోలు, టి.వి.లు, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఇంటర్‌నెట్ పనిచేయకపోగా; ఒకరి సమాచారము ఒకరికి తెలియక పోవును. వార్తా విశేషాలు వినడానికి గాని, లైవ్ ప్రోగ్రామ్‌లు చూడడానికి గాని వీలుపడదు.

కంప్యూటర్, టి.వి., టెలిఫోన్, సెల్‌ఫోన్, ఇంటర్‌నెట్ వంటి ఆధునిక పరికరాల ద్వారా ప్రపంచం చిన్నదై, దగ్గరైపోయినప్పటికి; ఆనాడు ఆ పరికరాలన్నీ పనిచేయ నప్పుడు ఒక ఇంటి నుండి మరొక ఇంటికే దూరమగును. మనుష్యుడు ఎవడికి వాడే ఒంటరియై అఘోరించును. ఒకరి సంగతి ఒకరికి తెలియక అల్లాడుదురు. అయ్యో! అది శ్రమ దినం! అది భయంకరమైన సమయం!

ప్రియ పాఠకా! నీ సమయమంతా దూరదర్శిని (టి.వి.), ఇంటర్‌నెట్ చూపించే లోక కార్యాలను చూచుట యందు గడుపుచు, దైవ దర్శనాన్ని ఆశించకుండా ఉంటున్నావా? నీ దూరదర్శిని, ఇంటర్‌నెట్ పనిచేయని రోజు ఏడ్చుట కంటె ఈనాడే ప్రభువు సన్నిధిలో కనిపెట్టి, పరలోక దర్శనము పొందుము!

## అయిదవ బూర

"అయిదవ దూత బూర ఊదినప్పుడు ఆకాశము నుండి భూమి మీద రాలిన నక్షత్రమును చూచితిని. అతడు అగాధము తెరవగా పెద్ద కొలిమిలో నుండి లేచు పొగ వంటి పొగ ఆ అగాధములో నుండి లేచెను; ఆ అగాధములోని పొగ చేత సూర్యునిని వాయు మండలమున చీకటి కమ్మెను. ఆ పొగలో నుండి మిడతలు భూమి మీదికి వచ్చెను. భూమిలో ఉండు తేళ్లకు బలమున్నట్టు వాటికి బలము ఇయ్యబడెను" (ప్రకటన 9:1-3).

ఇక్కడ మూయబడియున్న ఒక అగాధమును చూస్తున్నాము! ఆకాశము నుండి రాలిన నక్షత్రమునకు ఇయ్యబడిన తాళపు చెవితో ఆ అగాధమును తెరువగా, పెద్ద కొలిమిలో నుండి లేచు పొగ వంటి పొగ ఆ అగాధము నుండి లేచెను. ఆ పొగ వలన చీకటి కమ్మెను. ఆ పొగలో నుండి మిడతలు భూమి మీదికి వచ్చెను.

ఆ మిడతలు పొడుగైన వంగిన కాళ్ళతో ఉండెను. ఆ మిడతలకు తేళ్ళకు బలమున్నట్టు వాటికి బలమియ్యబడెను. ఆ మిడతల రూపము యుద్ధమునకు సిద్ధపడిన గుఱ్ఱములను పోలియుండెను. బంగారము వలె మెరయు కిరీటముల వంటివి వాటి తలల మీద ఉండెను. వాటి ముఖములు మనుష్యుల ముఖముల వంటివి! స్త్రీల తల వెంట్రుకల వంటి వెంట్రుకలు వాటికుండెను. వాటి పండ్లు సింహపు కోరల వలె ఉండెను. ఇనుప మైమరువుల వంటి మైమరువులు వాటి కుండెను. వాటి రెక్కల ధ్వని యుద్ధమునకు పరుగెత్తునట్టి విస్తారమైన గుఱ్ఱపు రథముల ధ్వని వలె ఉండెను. తేళ్ల తోకల వంటి తోకలును, కొండ్లును వాటికుండెను.

ఇక్కడ బహు వింతైన జీవులను చూస్తున్నాము! అవి మిడతల వలె ఉన్నవి. అయితే గుఱ్ఱములంత పెద్దగా ఉన్నవి. వాటి ముఖాలు మనుష్యుల ముఖాల్లా ఉన్నవి. వాటి వెంట్రుకలు స్త్రీల వెంట్రుకల వలె ఉన్నవి. వాటి పండ్లు సింహపు కోరల వలె ఉన్నవి. వాటికి రెక్కలున్నవి, వాటి తోకలకు కొండ్లు ఉన్నవి. ఈ వింతైన, వికృతమైన రూపాలు దేవుడిచ్చిన సౌందర్యాన్ని, మహిమను, తేజస్సును పోగొట్టుకొని; పాతాళములో ఒక మూలకు త్రోయబడిన సాతాను, అతని అనుచరులే!

లూసీఫర్‌తో పాటు అనేక దూతలు దేవునిపై తిరుగబడి, వాటి సుందరమైన రూపాలను పోగొట్టుకొని వికృతాకారముతో పాతాళములో బంధించబడినవి. ఈ అగాధములో పతనమైన అనేక వేల దూతలు బంధించబడి యున్నవి.

సాతాను ఏ రూపములో ఉండును? అని ఎవరైనా అడిగినచో, ప్రకటన గ్రంథము 9వ అధ్యాయములో ఉన్న వివరణ ప్రకారము ఉండునని చెప్పవచ్చును.

అగాధములో బంధించబడిన ఈ దూతలకు పాతాళపు దూత రాజుగా ఉన్నాడు. హెబ్రీ భాషలో వాని పేరు అబద్దోను, గ్రీకు భాషలో అపొల్లుయోను అనగా నాశనము చేయువాడు అని అర్థము! వాడే అపవాది లేక సాతాను!

దేవుడిచ్చు అనేక అవకాశాలను తృణీకరించి, అనేక శతాబ్దాలుగా ఆయన ప్రేమను అలక్ష్యము చేసి, దేవుని యందు విశ్వాసముంచక; తమ ఇష్టానుసారంగా జీవించిన వారందరిని అనగా నొసళ్ల యందు దేవుని ముద్ర లేని మనుష్యులందరిని బాధ పెట్టుటకు వాటికి అధికార మియ్యబడెను.

ఈ భయంకరమైన వింత జీవులు మనుష్యులపై పడి, వారిని బాధించుట మొదలుపెట్టుటను ఊహించండి! వాటి వికృతమైన రూపమే బహు భీతిని, భయమును కలిగించునదిగా ఉన్నది. వాటి తోకల వలన కలుగు బాధ, తేలు మనుష్యుని కుట్టునప్పుడుండు బాధ వలె ఉండును. వాటి పండ్లు సింహపు కోరల వలె ఉండును. వాటి పరుగు యుద్ధమునకు పరుగెత్తు గుఱ్ఱముల వలె ఉండును. వాటి రెక్కల ధ్వని భయంకరముగా ఉండును.

తోకలతో కుట్టుచు, పళ్ళతో పీకుతూ, కాళ్ళతో త్రొక్కుతూ, రెక్కలతో విసురుతూ అవి మనుష్యులను నానా తిప్పలు పెట్టునప్పుడు మనుష్యులు బహు బాధతో రోదింతురు. ఆ బాధ, వేదన తట్టుకొనలేక వారు మరణమును వెదకుదురు గాని అది వారికి దొరకనే దొరకదు. చావవలెనని ఆశపడుదురు గాని మరణము వారి యొద్ద నుండి పారిపోవునని బైబిలు చెప్పుచున్నది. అనగా వారు చావాలని ఉరి వేసుకొన్నా చావరు; చచ్చిపోదామని కిరసనాయిల్ పోసుకొని కాల్చుకొన్నా చావనే చావరు; చద్దామని విషము తెచ్చుకొని త్రాగినా, వారు మరింత బాధపడుదురు గాని, చావు వారికి రాదు! నీటిలో దూకినా, తుపాకులు, బాంబులతో పేల్చుకొన్నా మరణం వారికి రాదు. ఇది మొదటి శ్రమ!

అయ్యో! అది భయంకరమైన దినం! అట్టి భయంకరమైన బాధ నుండి, వేదన నుండి మనలను తప్పించుటకే యేసుక్రీస్తు సిలువలో మన పాపముల వలన వచ్చు వేదనను అనుభవించి, మనకు గొప్ప రక్షణ సిద్ధపరచి యున్నాడు.

ప్రియ పాఠకా! ఆ భయంకరమైన ఉగ్రత దినమున కలుగు వేదనను తప్పించు కొనుటకు నేడే క్రీస్తును ఆశ్రయించు! ఆ బాధ నొసళ్ల యందు దేవుని ముద్ర లేనివారికే! యేసును అంగీకరించిన ప్రతి ఒక్కరు ఆయన నామాన్ని వారి నొసళ్ల యందు ధరించెదరు. జీవ గ్రంథములో వారి పేర్లు వ్రాయబడును. **(సశేషం)**

– యన్. జయపాల్

**(ఇట్టి అంశములు గల 'ప్రకటన సందేశములు' పుస్తకము కావలసినవారు రూ. 100/-లను పంపి, పొందగలరు!)**

పిల్లలకు/ పెద్దలకు :

# పరస్పర ప్రేమ

ఇద్దరు అన్నదమ్ములు ఎంతో అన్యోన్యంగా జీవిస్తూ ఉండేవారు. పెద్దవాడు అవివాహితుడు. ఒంటరిగా జీవనం చేస్తున్నాడు. రెండవవానికి భార్య, ముగ్గురు బిడ్డలున్నారు. వారికి పిత్రార్జితం కొంత భూమి సంక్రమించింది. వారు ఆ ఆస్తిని ఉమ్మడిగానే ఉంచుకొంటూ, కలిసి పొలాన్ని సేద్యం చేస్తూ, పంటను రెండు సమాన వాటాలుగా వేసుకొని తమ ఉమ్మడి ఇంటిలో చెరియొక ప్రక్కన ఉండేవారు.

ఒక సంవత్సరం మామూలుగా పంటను ఇంటికి తెచ్చారు. ఆ రాత్రి పెద్దవాడికి నిద్ర పట్టలేదు. అతని మనస్సులో అనేక తలంపులు అతనిని కలతపెట్ట సాగాయి. నా తమ్మునికి భార్య, ముగ్గురు బిడ్డలున్నారు. నేను ఒంటరివాణ్ణి! నా ఒక్క పొట్ట కోసం పంటలో సమాన వాటా తీసుకోవడం న్యాయం కాదు అనుకొన్నాడు. అర్థరాత్రి వేళ లేచి తన పంటలో నుండి కొంత ధాన్యం తెచ్చి తమ్ముని కుప్పపై ఉంచి వెళ్ళి నిద్రపోయాడు.

ఆ రాత్రి తమ్ముడు కూడా నిద్రపోలేదు. తన అన్న విషయం ఆలోచించసాగాడు. అన్నయ్య ఈ లోకంలో ఒంటరివాడు. నేను వృద్ధుడినైతే నా బిడ్డలు నన్ను ఆదుకొంటారు. నా అన్నకు దిక్కెవరు? ముసలితనంలో ఆయనను చూసేవారు ఎవరు? పంటలో నేను సమాన వాటా తీసుకోవడం న్యాయం కాదు అని అతడు కొంత పంటను తీసుకు వెళ్ళి అన్న కుప్పపై ఉంచాడు. ఒకరు చేసినది మరొకరికి తెలియదు. మరునాటి రాత్రి కూడా వారు ఒకరికి తెలియకుండా మరొకరు ఆ విధంగానే చేసారు. గనుక ఉదయం చూస్తే రెండు వాటాలు సమానంగానే ఉన్నాయి.

మూడవనాటి రాత్రి వారు లేచి, తమ వాటాలోంచి కొంత తీసుకొని వెళ్ళి రెండవ ప్రక్కన వేసే ప్రయత్నంలో ఉండగా అనుకోని విధంగా ఇద్దరూ ఒకరికొకరు ఎదురుపడ్డారు. ఆశ్చర్యపడి ఒకరినొకరు కౌగలించుకొని ఏడ్చారు. ఇద్దరి హృదయాలు పరస్పర ప్రేమతో పొంగిపోయాయి. అన్నదమ్ములిద్దరూ చూపిన త్యాగ సహితమైన ప్రేమను దేవుడు గమనించి, ఆ స్థలాన్ని ఆశీర్వదించాడు.

అదే యెరూషలేములో కట్టించిన దేవాలయము యొక్క స్థలము (II దిన 3:1), మోరీయా పర్వతము (ఆదికాండము 22:2) పైనున్న ఒర్నాను కళ్ళము (I దిన 21:20-27).

– యన్. జయపాల్

**(ఇట్టి కథలు, ఉపమానములు, సంభవములు గల "సువార్త కథలు", "కరుణ కథలు" మరియు "క్రీస్తు ప్రేమ కథలు" అనే మూడు పుస్తకములు కావలసినవారు రూ. 240/-లను పంపి, పొందగలరు!)**

# నేను - నా బైబిలు

❖ పాత, క్రొత్త నిబంధనలు రెండూ దేవుని సంకల్పము; దేవుని వాక్కు అని నా గట్టి నమ్మకము. – డేనియల్ వెబ్స్టర్

❖ నేను నేర్పించిన కళలు, నేను వ్రాసినదంతా, నా ఆలోచన విధానంలో ఏదైనా గొప్పదనం ఉన్నది అనుకొన్నా, నా జీవితంలో నేను చేసిన దానంతటికీ కారణం – నేను చిన్నవాడిగా ఉన్నప్పుడు నా తల్లి ప్రతిరోజు నాతో బైబిలులో ఒక భాగం చదివించడం, కంఠతః పట్టించుట వలననే! – జాన్ రస్కిన్

❖ ప్రపంచం కలిగియుండగలిగిన విలువైన వస్తువు ఇంగ్లీషు బైబిలు. – అయిదవ జార్జి చక్రవర్తి

❖ మనం చదివే లేఖనాలు పైకి మిరుమిట్లు గొలిపేలా మెరుస్తున్నా, లోపల అంతకంటె తియ్యగా ఉంటుంది. – జెరోమ్

❖ లేఖనాలు పరిశుద్ధాత్మ పాఠశాల! ఇందులో అవసరమైనవి, ప్రయోజనకరమైనవి తొలగించబడలేదు గనుక మేలుకరము కానివేవీ బోధించడం లేదు. – కాల్విన్

❖ లోకములో నుండిన గొప్ప గొప్ప గ్రంథములన్నిటికిని జీవము పోసి, అన్నిటిని ఏకముగా కూర్చి, ఒక మహాసభ యెదుటకు తెచ్చినట్లైతే; ఆ స్థలములోనికి బైబిలు ప్రవేశించినచో ఏలాగైతే దేవుని మందసమును దాగోను గుడిలోనికి తెచ్చినప్పుడు ఫిలిష్తీయుల దేవతలన్నియు సాష్టాంగపడి, ముక్కలు ముక్కలుగా విరిగి పడ్డాయో ఆలాగే ఆ గ్రంథములన్నియు బైబిలునకు జోహారులర్పించుట తథ్యము! – ఐజాక్ న్యూటన్

❖ దర్శనములను గాని, కలలను గాని, చివరకు తన దూతలను గాని నా యొద్దకు పంపవద్దని దేవునితో ఒడంబడిక చేసుకొంటిని! కారణం, ఆయన అనుగ్రహించిన పరిశుద్ధ గ్రంథము అను యీవితో నేను తృప్తిపడగలను! ఎందుకనగా ఈ జీవితమునకును, రాబోవు జీవితమునకును నేను తెలుసుకొనగల వాటన్నిటికి కావలసిన సూచనలను బైబిలు విపులముగా కలిగియున్నది. – మార్టిన్ లూథర్

❖ బైబిలు వంటి గ్రంథము 'నభూతో నభవిష్యత్' (ఇంతకుముందు లేదు, ఇకముందు ఉండబోదు). – ఛార్లెస్ డికెన్స్

❖ పశ్చిమ దేశాల నాగరికతను సంఘటితం చేసి, ఒకటిగా నిలిపింది బైబిలు గ్రంథమే! బైబిలు గ్రంథమే లేకపోతే మనకు ఈ నాగరికత ఉనికిలోనికి వచ్చేది కాదు, నిలిచియుండేది కాదు. – హెచ్.జి. వెల్స్

# నాయకుడా! - సేవకుడా!

యేసు ప్రభువు గొప్ప జనసమూహములను చూచినప్పుడు, వారు కాపరి లేని గొఱ్ఱెల వలె ఉన్నందున వారి మీద కనికరపడి, వారికి అనేక సంగతులను బోధింపసాగెను అని మార్కు 6:34లో చూస్తున్నాము! నేడు యేసు ప్రభువును నమ్మకోవాలని ఆశించేవారు, నమ్మకొన్నాము అని చెప్పేవారు కోకొల్లలుగా ఉన్నారు. మేము సేవకులము, దేవుడు మమ్మును పిలిచాడు అంటూ వివిధ పరిచర్యలు చేస్తున్నాము, ఫౌండర్లు మేమే అనే పాస్టర్లను ఎందరినో చూస్తున్నాము!

అయితే ఆత్మల భారము కలిగి కన్నీటితో సువార్త ప్రకటించువారు, క్రీస్తు ప్రేమతో నింపబడి పాపులను ప్రభువు వైపు త్రిప్పాలని ఆశించే సేవకులు, నేను మీ కొరకు ప్రార్థించని యెడల పాపమగును అన్నటువంటి సమూయేలు వలె ప్రార్థించే దైవజనులు, ఉచితముగా సువార్త ప్రకటించుటయే నా జీతమని అన్న పౌలు వంటి అపొస్తలులు ఎందరు ఉన్నారు? ఈనాడు పునరుత్థానుడై, తండ్రి కుడిపార్శ్వమున కూర్చొని విజ్ఞాపన చేస్తున్న మన ప్రభువు మనలను చూసి, జాలిపడి, బాధపడు తున్నాడు.

రాజు లేని కాలములో ప్రతివాడును తన తన ఇష్టానుసారంగా ప్రవర్తించిరి (న్యాయాధిపతులు 21:25) అని అన్నట్లు; ఈనాటి కాపరులు ప్రధాన కాపరియైన ప్రభువుపై ఆధారపడకుండా, తమ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. నాయకత్వం అంటే అధికారం చెలాయించడం అని, తన మాట చెల్లించుకోవడమే అని, అది గొప్ప హోదా అని భావిస్తూ; దేవుని చిత్తానికి ప్రాముఖ్యత నివ్వకుండా ఎలా జనులను పోగుచేసుకోవాలి, ఎలాగు డబ్బు సంపాదించాలి, పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలి, ఇతరుల కంటె గొప్ప సేవకుడను అనిపించుకోవాలి అనుకొంటూ కండ బలాన్ని, బుద్ధి బలాన్ని, డబ్బు బలాన్ని ఉపయోగిస్తూ పరిచర్యను విస్తరింప చేద్దాము అనుకొంటున్నారే గాని; శక్తిచేత కాదు, బలము చేత కాదు, ఆత్మ ద్వారానే జరుగునన్న ప్రభువు మాటను మరచిపోతున్నారు (జెకర్యా 4:6-7). 'తన్ను తాను హెచ్చించు కొనువాడు తగ్గించబడును, తన్ను తాను తగ్గించుకొను వాడు హెచ్చించబడును' అన్న విషయాన్ని గుర్తించక యున్నారు.

"మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండ వలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. అలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని; పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను" (మత్తయి 20:26-28).

ఆనాటి సంఘము భూమిని తలక్రిందులు చేస్తే, ఈనాటి క్రైస్తవ్యం లోకములో పడి తలక్రిందులవుతున్నది. ఇందు నిమిత్తమే దేవుని నామము అన్యజనుల మధ్య దూషింపబడుచున్నది (రోమా 2:24).

నేటి ప్రసంగ ధోరణి వివాదాలతో నిండినది గాను లేక మంచి సంగతులతో ఆదరించు మాటలతో కూడినది గాను ఉన్నది. ఆశ్చర్యాలు, అద్భుతాలు, పరిశుద్ధాత్మ అంటూ కలిపి, చెరిపెడు మాటలతో నిండియున్నది గాని; దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16) అన్న విషయాన్ని అనుసరించుట లేదు.

స్వస్థతలు, అభిషేకాలు, ఆత్మ వరాలు, ఆర్థిక అభివృద్ధి అంటూ బోధిస్తున్నారే గాని; ఉపదేశ సారమేదనగా, పవిత్ర హృదయము నుండియు, మంచి మనస్సాక్షి నుండియు, నిష్కపటమైన విశ్వాసము నుండియు కలుగు ప్రేమయే (1 తిమోతి 1:5) అనే విషయాన్ని గుర్తించటం లేదు. పాటలకు, సంగీత వాద్యములకు ప్రాముఖ్యత ఇస్తున్నారే గాని; పశ్చాత్తాపంతో, విరిగి నలిగిన హృదయముతో ప్రభువును స్తుతించి ఆరాధించటం లేదు.

అయ్యో! ఇవి అంత్య దినములు! పైకి భక్తి గలవారి వలె ఉండి, దాని శక్తిని ఆశ్రయించని వారిగాను, దేవుని కంటె సుఖానుభవాలను ఎక్కువగా ప్రేమించువారి గాను ఉండు దినములు (2 తిమోతి 3:4-5). ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి (1 యోహాను 4:1) అనే హెచ్చరికను గుర్తించవలసిన దినములు!

గనుక సేవకా! నీ పిలుపు ఏంటో తెలుసుకో! రెండవ స్థానాన్ని అంగీకరించ డానికి సందేహపడకు! 'నీవు రాజవగుదువు, నేను నీకు సహకారి నౌదును' అన్నది మంచిది! నా ఇష్టమే జరగాలనక, ఎవరో ఒకరికి లెక్క అప్పజెప్పాలి అనే మనసు కలిగియుండుట మంచిది. మనుష్యుల మన్ననల మీద, పొగడ్తల మీద ఆధారపడక; మనుష్యులను సంతోషపెట్టాలనే ఆలోచన వీడి, దేవుని ముందు యథార్థపరుడవై యుండి ఆయన మెప్పు కొరకు, ఆయన యిచ్చు ఈవి కొరకు ఎదురుచూచుట మంచిది! లాభనష్టాలను లెక్కలేసుకొనే సేవ కాక; త్యాగముతో, సమర్పణతో పరిచర్య చేయాలి! నా జీవితం ద్వారా, నా ప్రసంగము ద్వారా ఆయన హెచ్చవలసి యున్నది, నేను తగ్గవలసి యున్నది అనేది మరువద్దు!

మరణము వరకు నమ్మకముగా ఉందాం, ప్రభువు ఇచ్చు జీవ కిరీటం పొందుకొందాం!

– యన్. జయపాల్

మీరు చదివారా?

# కల్వరి ప్రచురణలు

మీ ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే Dr. N. జయపాల్ గారి రచనలు

| | | | |
|---|---|---|---|
| 1. | బైబిలులోని 66 పుస్తకములలో క్రీస్తు | (66 పుస్తకములపై వివరణ) | 100.00 |
| 2. | బైబిలులోని 2555 పదాలకు అర్థాలు తెలుసుకొందాం! | | 100.00 |
| 3. | కల్వరి సిరులు | (నూటయాభై ప్రసంగాంశములు) | 100.00 |
| 4. | ఫలించుటకు సహకారి | (విశ్వాసులకు, సేవకులకు సహకారి) | 75.00 |
| 5. | మీకు తెలుసా? | (బైబిలు నిరూపించే ఈ 85 విశేషములు) | 75.00 |
| 6. | గొప్ప పలుకులు | (భక్తుల, మిషనెరీల సమయోచిత పలుకులు) | 75.00 |
| 7. | జ్ఞానవంతురాలు–మూఢురాలు | (పాతనిబంధనలోని 25 మంది వనితల చరిత్ర) | 80.00 |
| 8. | కొనియాడబడిన స్త్రీలు | (క్రొత్తనిబంధనలోని 25 మంది వనితల చరిత్ర) | 80.00 |
| 9. | యౌవనుడా! నీ గమ్యమేది? | (బైబిలులోని 25 మంది యౌవనుల చరిత్ర) | 80.00 |
| 10. | రాజుల చరిత్ర | (ఇశ్రాయేలు, యూదా రాజుల చరిత్ర) | 80.00 |
| 11. | కరుణ కథలు | (రెండు వందల చిన్న కథలు) | 80.00 |
| 12. | సువార్త కథలు | (తొంభై కథలు) | 80.00 |
| 13. | అగ్ని సందేశములు | (44 క్లుప్త సందేశములు) | 75.00 |
| 14. | దేవుని వాక్య ధ్యానములు | (88 క్లుప్త వర్తమానములు) | 75.00 |
| 15. | ప్రసంగసాగరము | (నలభై క్లుప్త ప్రసంగములు) | 80.00 |
| 16. | ఉజ్జీవ ప్రసంగములు | (ఇరవై ఐదు ప్రసంగములు) | 75.00 |
| 17. | ప్రసంగ జ్వాలలు | (ముప్పై మూడు ప్రసంగములు) | 75.00 |
| 18. | ప్రకటన సందేశములు | (ప్రకటన గ్రంథములోని ముఖ్యాంశాలు) | 75.00 |
| 19. | కల్వరి యోధులు | (25 మంది భక్తుల, మిషనెరీల చరిత్ర) | 75.00 |
| 20. | సిలువ సాక్షులు | (ఇరవై ఐదు మంది మిషనెరీల, భక్తుల చరిత్ర) | 60.00 |
| 21. | మేము దేవుని జతపనివారము | (పౌలు పరిచర్యలో ఉన్న ఇరవై మంది చరిత్ర) | 50.00 |
| 22. | హృదయ రహస్యములు | (ముప్పై రకముల హృదయ స్థితులు) | 80.00 |
| 23. | ప్రభువా! నీ అడుగుజాడలలో నడువనిమ్ము | (క్రీస్తువలె నుండుట ఎట్లు?) | 45.00 |
| 24. | నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే! | (యన్.జయపాల్ గారి స్వీయ చరిత్ర) | 100.00 |
| 25. | సిలువమూర్తి శిష్యులు | (పండ్రెండు మంది శిష్యుల చరిత్ర) | 40.00 |
| 26. | ఆత్మఫలమేమనగా | (గలతీ 5:22పై ధ్యానము) | 35.00 |
| 27. | క్రీస్తు ప్రేమ కథలు | (నలభై నాలుగు కథలు) | 35.00 |
| 28. | ప్రభువా! ప్రార్థన నేర్పుము | (ప్రభువు నేర్పిన ప్రార్థనపై ధ్యానం) | 45.00 |
| 29. | ప్రియుడా! ప్రార్థించు | (ముప్పై రకముల ప్రార్థనా పద్ధతులు) | 45.00 |
| 30. | ఉపవాస ప్రార్థనా శక్తి రహస్యం | (ఉపవాస ప్రార్థన ఫలితములు) | 45.00 |

| | | | |
|---|---|---|---|
| 31. | హృదయ పరిశోధన | (హృదయములోని పాపములు-విడుదల) | 35.00 |
| 32. | ఏది నీ మార్గము? | (జీవ-మరణ మార్గములు) | 40.00 |
| 33. | ప్రత్యక్షపు గుడారములో క్రీస్తు | (ప్రత్యక్షపు గుడారము యొక్క వివరణ) | 35.00 |
| 34. | యేసులో సురక్షత | (బైబిలులోని ఆశ్రయపురములలోని క్రీస్తు) | 30.00 |
| 35. | నేను ఉన్నవాడను | (దేవుని యొక్క పండ్రెండు నామములు) | 35.00 |
| 36. | గుంటనక్కలను పట్టుకొనుడి | (చిక్కులబెట్టు ఏడు పాపములు) | 45.00 |
| 37. | సిలువ ప్రేమ | (క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు) | 35.00 |
| 38. | అంత్యదినములలో అపాయములు జాగ్రత్త! | (హెచ్చరికలు) | 40.00 |
| 39. | హృదయ పరీక్ష | (హృదయమును పాడుచేయు పాపములు) | 25.00 |
| 40. | నిజ క్రైస్తవులు | (సంపూర్ణ క్రైస్తవత్వమునకు గల లక్షణములు) | 40.00 |
| 41. | చిన్నవి నాలుగు కలవు | (సామెతలు 30:24-28పై ధ్యానము) | 35.00 |
| 42. | పండుగలు అప్పుడు-ఇప్పుడు | (పాతనిబంధనలోని పండుగలు) | 20.00 |
| 43. | సమస్యల్లో ఉన్నారా? | (సమస్యల్లోని అంతరార్థము) | 40.00 |
| 44. | ప్రభువా! నీ చిత్తములో సాగనిమ్ము | (దేవుని చిత్తము తెలుసుకొనుట ఎట్లు?) | 30.00 |
| 45. | ప్రభువా! ఆత్మల భారమిమ్ము | (ఆత్మల జాలరులుగా ఉండుటకు ప్రార్థన) | 25.00 |
| 46. | ప్రభువా! నన్ను పరిశోధించుము | (హృదయశుద్ధికి సహకారి) | 30.00 |
| 47. | ప్రభువా! నన్ను కనికరించుము | (పేతురు, యూదాల అంతము) | 20.00 |
| 48. | ప్రభువా! నన్ను వాడుకొనుము | (దేవుని చేతిలో వాడబడుటకు సిద్ధపాటు) | 25.00 |
| 49. | ప్రభువా! విరిగిన హృదయమిమ్ము | (విరిగిన హృదయ స్థితి) | 30.00 |
| 50. | విత్తువాని ఉపమానము | (నాలుగు నేలల వివరణ) | 20.00 |
| 51. | కుటుంబములను కట్టు సత్యములు | (కుటుంబములకు సలహాలు) | 150.00 |
| 52. | కృపగల ఉపదేశములు | (విశ్వాసులకు అవసరమైన సందేశాలు) | 100.00 |

**ఈ 52 పుస్తకముల మొత్తము వెల రూ. 3,000/-. అయితే ప్రత్యేక తగ్గింపు ధరగా రిజిస్టర్డ్ పోస్ట్‌ఖర్చుతో సహా కేవలం రూ. 2,500/- లకే పొందగలరు!**

**వివరములకు : (0) 89 39 39 39 39**

## కల్వరి ప్రేమధారల స్పైరల్ బౌండ్ బుక్స్

2013, 2015, 2016, 2017 మరియు 2018 సంవత్సరముల 'కల్వరి ప్రేమధార' పత్రికలు ఏ సంవత్సరానివి ఆ సంవత్సరం స్పైరల్ బౌండ్ బుక్స్‌గా (మొత్తం 5) సిద్ధంగా యున్నవి! ఒక్కొక్క సంవత్సరపు బౌండ్ బుక్ వెల రూ. 50/-. అన్నీ కావాలంటే రిజిస్టర్డ్ పోస్ట్ ఖర్చుతో సహా రూ. 450/- పంపి, పొందగలరు!

మీరు M.O.లు పంపవలసిన చిరునామా :

**Dr. N. JAYAPAUL, 29, New Colony Road, Velachery, Chennai - 600 042.**

# నీవు హింసించుచున్న యేసును!

**"నేనభిషేకించిన వారిని ముట్టకూడదనియు, నా ప్రవక్తలకు కీడు చేయకూడదనియు ఆయన ఆజ్ఞ ఇచ్చెను".** (కీర్తన 105:14)

దేవుని చేత ఏర్పరచబడిన ఆయన సేవకులకు కీడు చేయుట చాలా ఘోరమైన పాపము! దేవుని మాటలను ప్రజలకు చెప్పుటకు, సిలువ సువార్తను ప్రకటించుటకు దేవుడు దేవదూతల కంటె మనుష్యులనే వాడుకొనుచున్నాడు. కావున దేవుని సేవకులకు ఎదురు తిరుగువారు దేవుని పైకి తిరుగబడువారే!

నిన్ను నిందించు వారి నిందలు నాపైన పడుచున్నవని ప్రభువు సెలవిచ్చుచున్నాడు. ఇశ్రాయేలీయులు మోషే, అహరోనుల మీద సణుగుచుండగా; యెహోవా ఆ సణుగుడు వినెను. మీ సణుగుడు మా మీద కాదు, యెహోవా మీదనే అనిరి (నిర్గమ 16:8). సణిగినందున వారిలో అనేకులు చనిపోయిరి. అహరోను మిర్యాములు దేవుని చేత ఏర్పరచబడిన మోషేకు వ్యతిరేకముగా మాట్లాడగా, దేవుడు ఆ మాటలు వినెను. దేవుని కోపము వారి మీద రగులుకొనగా, మిర్యాము కుష్ఠరోగి ఆయెను.

సౌలు క్రైస్తవులను హింసించుచుండెను. ప్రభువు సౌలుకు దమస్కు రోడ్డులో దర్శనమిచ్చి 'నేను నీవు హింసించుచున్న యేసును' అనెను. అతను యేసును నేరుగా హింసించలేదు గాని, క్రైస్తవులను హింసించుచుండెను. అననీయ, సప్పీరాలు పేతురుతో అబద్ధమాడగా; నీవు మనుష్యులతో కాక, దేవునితో అబద్ధమాడితివి అనెను (అపొ. కార్య. 5:4). వారు మరణించిరి. పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా చేయు పాపమునకు క్షమాపణ లేదు.

దేవుడు అభిషేకించిన దేవుని సేవకులను మోసగించుట భయంకరము! వారిని నిందించకూడదు, వారితో అబద్ధమాడకూడదు, వారిని హింసించకూడదు. అలాగు చేసిన యెడల, అది ప్రభువునకు వ్యతిరేకముగా చేయుటయే! దేవుని దూతలను ఎగతాళి చేయుచు, ఆయన వాక్యములు తృణీకరించుచు, ఆయన ప్రవక్తలను హింసించుచుండగా, నివారింప శక్యము కాకుండా దేవుని కోపము ఆయన జనులపైకి వచ్చెను (2 దిన 36:16).

కొన్నిసార్లు దేవుని బిడ్డలలో కొన్ని లోపములు ఉండవచ్చును గాని, వారిని తీర్పు తీర్చుటకు దేవునికి వదలివేయవలెను. సౌలు దేవుని చేత అభిషేకించబడిన రాజు. గాని అతను అసూయతో దావీదును చంపుటకు వెంటాడుచుండెను. దావీదుకు సౌలును చంపుటకు తరుణము దొరికినను "ఇతడు యెహోవా చేత అభిషేకింపబడినవాడు. కనుక నేను చంపననెను" (1 సమూయేలు 24:6). "నీకును

నాకును మధ్య యెహోవా న్యాయము తీర్చును. యెహోవా నా విషయమై పగ తీర్చును గాని నేను నిన్ను చంపను" (1 సమూయేలు 24:12). అంతేగాక, సౌలు పై వస్త్రపు చెంగును కోసినందున మనస్సులో నొచ్చుకొనెను.

మనము కూడా ఇటువంటి మనస్సు కలిగియుందము. దేవుని బిడ్డలను ప్రేమించి, వారిని విసికించక వారి కొరకు ప్రార్థన చేయుదము. "మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు. వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక, దుఃఖముతో కాక ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి" (హెబ్రీ 13:17).

– యన్. జయపాల్

## ఉత్తమ భర్తకు ఉండే లక్షణాలు

- ✰ భార్యను ప్రేమించాలి! (ఎఫెసీ 5:25)
- ✰ స్త్రీగా ఆమె బలహీనతలు గ్రహించాలి! (1 పేతురు 3:7)
- ✰ కుటుంబాన్ని పోషించాలి! (1 తిమోతి 5:8)
- ✰ భార్యకు దాంపత్య హక్కులను ఇవ్వాలి! (1 కొరింథీ 7:3)
- ✰ తన స్వంత శరీరంలాగ భార్యను పోషించి, సంరక్షించాలి! (ఎఫెసీ 5:28,29)
- ✰ భార్యకు శిరస్సుగా ఉండాలి! (ఆది 2:22)
- ✰ భార్యను సంతోషపెట్టాలి! (సామెతలు 5:18)
- ✰ భార్యతో మృదువుగా మాట్లాడాలి! (పరమ 2:10-14)

**భర్త అన్నివేళలా భార్యకు అండదండగా ఉంటూ, జీవితాంతం ఆమెకు అనురాగాన్ని పంచాలి!**

## ఉత్తమ భార్యకు ఉండే లక్షణాలు

- ✰ భర్తకు విధేయురాలిగా ఉండాలి! (కొలొస్స 3:18)
- ✰ భర్తను ఘనపరచాలి! (సామెతలు 31:23)
- ✰ భర్తను ప్రేమించాలి! (తీతు 2:4)
- ✰ సత్ప్రవర్తన కలిగియుండాలి! (1 పేతురు 3:1-6)
- ✰ ఇంటిని గూర్చి ప్రత్యేక శ్రద్ధ చూపాలి! (సామెతలు 31:15-27)
- ✰ జ్ఞానము, పవిత్రత కలిగిన ఇల్లాలుగా ఉండాలి! (తీతు 2:5)
- ✰ భర్తను సంతోషపరచాలి! (1 కొరింథీ 7:34)
- ✰ భర్తకు సహాయకురాలిగా ఉండాలి! (ఆది 2:18-20)
- ✰ భర్త తరఫు వారిని తనవారిలా రూతు వలె చూసుకోవాలి! (రూతు 1:16,17)

**భర్త విజయానికైనా, పరాజయానికైనా భార్యే చాలా వరకు కారణం! ఇంటికి దీపం ఇల్లాలే!**

– సెలెక్టెడ్

# సిలువ యుద్ధం అంటే ప్రార్థన

సిలువ యుద్ధం అంటే ప్రార్థన–కన్నీరు–రక్తస్వేదం! ప్రార్థన లేనిదే క్రైస్తవుడికి మనుగడ లేదు. అనుదినాహారం కావాలంటే ప్రార్థించాలి! శోధనల్లో జయం కావాలంటే ప్రార్థించాలి! పరిశుద్ధాత్మ నింపుదల కావాలంటే ప్రార్థించాలి! దయ్యాలను పారద్రోలాలంటే ప్రార్థన కావాలి! శత్రువులను ప్రేమించాలంటే ప్రార్థించాలి! ఆధ్యాత్మిక కోతపనికి పనివారు కావాలంటే ప్రార్థించాలి! విశ్వాసుల బలంలోని రహస్యం–ప్రార్థన! ఏమి ఉన్నా, లేకపోయినా ప్రార్థన లేకపోతే బ్రతుకలేము! ప్రార్థన... ప్రార్థన... ప్రార్థన...!

రాజ్యాలు, ప్రభుత్వాలు దేవుని పర్యవేక్షణలో దేవుని అదుపులో ఉన్నాయి. "నీతి జనములు ఘనతకెక్కుటకు కారణము, పాపము ప్రజలకు అవమానము తెచ్చును" (సామెతలు 14:34) అని వాక్యములో చెప్పబడిన ప్రకారం ఏ రాజ్యమైనా నీతిగలదైతే, ఘనతకెక్కుతుంది. అయితే పాపము ఆ జాతికి అవమానము తెస్తుంది. రాజ్యాధికారంలో ఉన్నవారి కోసం ప్రార్థించాలి! జాతికి ఆధ్యాత్మిక ఆరోగ్యం కలగాలంటే క్రైస్తవులు తమ ప్రభుత్వం పక్షాన విజ్ఞాపన చెయ్యాలి!

యేసు మూడుసార్లు శోధించబడ్డాడు. యేసు ఎలా శోధనలన్ని జయించాడు? లౌకిక విధానాలను ఆయన తిరస్కరించాడు. శ్రమల మార్గాన్ని, సిలువ మార్గాన్ని ఆయన చేపట్టాడు. ప్రార్థించటం ద్వారా మనకు క్రీస్తు సారూప్యము వస్తుంది. లోకము క్రీస్తును ద్వేషిస్తుంది. అందుచేత మనకును శ్రమానుభవం సంక్రమిస్తుంది. యేసు మనలను స్వీకరించి మనకు తనకు తాను యిచ్చివేసుకుంటాడు. ఇది ప్రార్థనలో జరిగే ప్రక్రియ!

ప్రార్థన విశ్వాసాన్ని అర్థవంతం చేస్తుంది. వ్యక్తిగతంగా దేవునితో సంబంధాన్ని పటిష్ఠం చేస్తుంది. ప్రార్థన ఆరాధనను ఆధ్యాత్మీకరిస్తుంది. ఆరాధన యాంత్రికము కాకుండా, అందులోని ఆధ్యాత్మిక విలువలను నూతనపరుస్తుంది. మానవునికి గల పరస్పర సంబంధం ప్రార్థన పరిధిలో వ్యక్తిగతంగా బలపడుతుంది.

ప్రార్థన అంటే దేవుడిని అవి ఇవి అడగడం మాత్రం కాదు! దేవుడిని అన్వేషించటం, ఆయనను కనుగొనటం, దేవుడికి మన జీవితంలో స్వేచ్ఛనివ్వటం, దేవుడికి నిర్నిబంధంగా మనలను మనం సమర్పించుకోవటం, మనిషి చేయలేనిది దేవుడు ఆ మనిషి ద్వారా చేయడానికి ప్రార్థనే ఏకైక మార్గం! దేవునితో సన్నిహిత సహవాసమే ప్రార్థన! ప్రియ సోదరీ! సోదరా! ప్రార్థన మరువకండి! – సెలెక్టెడ్

# గెత్సేమనేకు - కల్వరికి వెళ్ళుదుము గాక!

సిలువ వేయబడినవాని వెంబడించు మనము సుఖముగా జీవించవలెనని కాదు, పాపముతో బాధ ననుభవించున్న ప్రపంచము కొరకు శ్రమపడుటకే పిలువ బడితిమి!

అయితే మనము ఆ శ్రమ నుండి తప్పించుకొని తిరుగుచున్నాము. ప్రభువు మనలను క్షమించును గాక!

ఆయనకు ముండ్ల కిరీటముండగా, మనము గులాబీ పూల కిరీటము ధరించు కొందుమా? ఆయన చేతులలో మేకులు కొట్టబడియుండగా, మన చేతులకు ఆభరణములు తగిలించుకొని తిరుగు దుమా? ఆయన పాదములు బంధింపబడి యుండగా, మనము మన కిష్టమొచ్చిన విధముగా తిరుగుదుమా?

మనకు శ్రమయననేమో తెలియునా? సుఖభోగములను; సొమ్ము, సంపాదన లను ఆయన కొరకు త్యాగము చేయు దము గాక! మనలను ప్రేమించిన వానిని నిజముగా ప్రేమించుటకై గెత్సేమనేకును, కల్వరికిని వెళ్ళుదుము గాక! -అమీకార్ మైఖేల్

# ఎస్తేరు గ్రంథ ప్రత్యేకతలు

★ అహష్వేరోషు విరక్తి (1:1 - 2:20)
★ మొర్దెకై రాజభక్తి (2:21-23)
★ హామాను కుయుక్తి (3:1-15)
★ ఎస్తేరు సేవాశక్తి (4:1 - 8:2)
★ యూదుల విముక్తి (8:3 - 10:3)

# ఉజ్జీవం కావాలంటే,...

మొదటిగా, ప్రతి క్రైస్తవుడు మొదట దేవునితో తన హృదయమును సరిచేసు కొనవలెను. అది చేయకుండా ఎంత ప్రార్థించినా ఉజ్జీవము రాదు!

రెండవదిగా, అట్లు శుద్ధి చేసుకొన్న వారు కొద్దిమందైనా సరే, కలిసి ఏక మనస్సుతో దేవుడు ఆకాశము నుండి ఉజ్జీవము పంపువరకు ప్రార్థించవలెను!

మూడవదిగా, అప్పుడు దేవుని చేతు లకు తమ్మును తాము పూర్తిగా అప్పగించు కొని, ఆత్మల రక్షణకై ఆయనకిష్టానుసార ముగా వాడబడుటకు ఒప్పుకొనవలెను.

ఇట్లు చేసిన యెడల తప్పక గొప్ప ఉజ్జీవము సంఘములో గాని, సముదాయ ములో గాని కలుగునని అనుభవపూర్వక ముగా నేను చెప్పుచున్నాను. - ఆర్.ఏ. టోరీ

# జీవిత గడియారం

జీవితమనే గడియారానికి ఒకేసారి 'కీ' యివ్వబడింది. మరి ఏ వ్యక్తికి దీని మీద అధికారం లేదు. దీని ముళ్ళు ఆల స్యంగా ఆగుతాయో, త్వరగా ఆగుతాయో ఎవ్వరూ చెప్పలేరు.

ఒకడు సంపదను కోల్పోవడం నిజంగా విచారించదగ్గదే! ఆరోగ్యాన్ని కోల్పోవడం మరింత విచారకరం! కాని, ఆత్మను కోల్పోవడం తీవ్ర నష్టం! దానిని ఎవ్వరూ పూడ్చలేరు.

ఈ చిన్న విషయాన్ని మీరు చదివే లోగా 89 మంది చనిపోయారు. ప్రతి గంటకు 5,340 మంది తమ సృష్టికర్తను కలుసుకోవడానికి వెళ్తున్నారు. ఇలాంటివారు నరకం బారిన పడకుండా సువార్తతో కలవ డానికి నీవేమి చేస్తున్నావు? - ది గ్రేప్ వైన్

విశ్వాసులకు :

# దేవుని గద్దింపు

**"దేవుడు గద్దించు మనుష్యుడు ధన్యుడు కాబట్టి సర్వశక్తుడగు దేవుని శిక్షను తృణీకరింపకుము".** (యోబు 5:17)

ప్రేమించుట అనగా ఆదరించుట, త్యాగము చేయుట, పట్టించుకొనుట వంటివి ఒక ప్రక్కనున్న విషయాలైతే; బుద్ధి చెప్పుట, హెచ్చరించుట, గద్దించుట, శిక్షించుట అనునవి మరొక ప్రక్క ఉన్న విషయాలు! తప్పు చేసిన వ్యక్తికి బుద్ధి చెప్పాలి, వినకపోతే హెచ్చరించాలి, ఇంకా సరిచేసుకోకపోతే గద్దించాలి, ఇక మాట వినని స్థితికి వస్తే శిక్షించాలి కూడా! దేవునిలో ఈ విషయాలను మనము చక్కగా గమనించగలము!

ఆయన బిడ్డలుగా ఉన్న మనమును అట్టి మనస్తత్వాన్ని కలిగియుండాలి! మన బిడ్డలను మనము ఖచ్చితంగా ప్రేమిస్తాము! వారికి కావలసినవి ఎన్నో కొనిపెడ తాము, వారి సంతోషము కొరకు ఏదైనా చేయడానికి ఇష్టపడతాము! అదే సమయంలో వారు తప్పు చేసినప్పుడు వారిని సరిచేయవలసిన బాధ్యత కూడా మన మీద ఉన్నది.

దేవుని మందిరములో ముఖ్యమైన యాజకుడుగా ఉన్న ఏలీ, తన కుమారులు యాజకులై యుండి కూడా పాపము చేస్తున్నారని తెలిసినప్పుడు ఏమీ పట్టనట్లుగా ఉండిపోయాడు. కాస్త మెల్లగా మందలించి, వదిలేసాడే గాని; వారు ఆ పాపములను మానునట్లు హెచ్చరించలేదు, గద్దించలేదు. చివరికి ఆ ఇంటిలోనికి మరణము, శాపము వచ్చినవి. చూసారా ఇది ఎంత భయంకరమైన విషయమో! గనుక నీ ఇంటివారిని గమనించు, వారిని పరిశీలించు! వారు తప్పు చేస్తే గద్దించు, దేవుని వైపు వారిని నడిపించు! ఏలీయా తన బిడ్డల విషయమై అజాగ్రత్తగా ఉండి, తన ఇంటికి మరణము తెచ్చుకొన్నాడు.

భర్త తన భార్యను ప్రేమించాలి అని బైబిలు చెప్పుచున్నది. అదే సమయంలో ఆమె పొరపాటు చేస్తే ఆమెను గద్దించాలి కూడా! యోబు తన భార్య దేవుని మేళ్ళను మరచి; కలిగిన విపత్తును బట్టి, దుఃఖమును బట్టి కృతజ్ఞతను వీడి అవిశ్వాసురాలు వలె మాట్లాడినప్పుడు గద్దించాడు. తద్వారా ఆ తరువాత తన కుటుంబాన్ని కాపాడుకొన్నాడు.

భక్తులు పాపము చేస్తే దేవుడు ఊరుకొనలేదు. వారు ఎంతటి గొప్ప వ్యక్తులైనా సరే, దేవుడు వారి పాపమును ఖండించాడు. దావీదు పాపము చేసి, దానిని

కప్పిపుచ్చుకోవాలనుకొన్నాడు. అయితే దేవుడు నాతాను ప్రవక్తను పంపించి, దావీదును గద్దింపచేసాడు. అప్పుడు దావీదు ఎంతగానో అంగలార్చాడు, రొమ్ము కొట్టుకొని ప్రలాపించాడు. పరిశుద్ధాత్మను తన యొద్ద నుండి తీసివేయవద్దు అంటూ ఉపవాసముండి ప్రార్థించాడు. ఆ తరువాత అతడు "నీతిమంతులు నన్ను కొట్టుట నాకు ఉపకారము, వారు నన్ను గద్దించుట నాకు తైలాభిషేకము" (కీర్తన 141:5) అని చెప్పగలిగాడు.

దేవుని సొత్తయిన నీవు ఎలా ఉన్నావు? దావీదు గద్దింపునకు లోబడినప్పుడు తన తప్పు నుండి విడుదల పొందటమే కాక, దేవుని యొద్ద నుండి శాశ్వతమైన కృపను పొందుకొన్నాడు. తన ఆపద సమయాలలో దేవుని చెంతకు రాగలిగాడు. 'ఈ ఆపదలు తొలగిపోవు వరకు నీ రెక్కల నీడను శరణుజొచ్చి యున్నాను' (కీర్తన 57:1) అని వేడుకొన్నాడు. 'నీవు నాకు ఎత్తయిన కోటగా ఉన్నావు' (కీర్తన 59:16) అని దేవుని స్తుతించాడు. నీవు దేవుని యందు విశ్వాసముంచి, ఆయనపై ఆనుకొన్నప్పుడు ఆయన నిన్ను పూర్ణశాంతి గలవానిగా కాపాడును (యెషయా 26:3).

ఈ దినములలో గద్దించువారు కరువగుచున్నారు, గద్దించినను దానిని స్వీకరించువారు తక్కువగుచున్నారు. ఒక వ్యక్తిని గద్దించాలంటే ముందు నీవు ఆ విషయంలో సరిగా ఉండాలి! అప్పుడు నీవు ధైర్యంగా గద్దించగలవు! "గద్దింపును లక్ష్యపెట్టువాడు ఘనత నొందును" (సామెతలు 13:18); "గద్దింపును వినువాడు వివేకియగును" (సామెతలు 15:32) అని వాక్యము సెలవిస్తున్నది. అయితే "అపహాసకుడు గద్దింపునకు లోబడడు" (సామెతలు 13:1) అని కూడా దేవుని వాక్యము చెప్పుచున్నది.

గద్దించడానికి ధైర్యం ఉండాలి! నీవు దేవుని పక్షంగా నిలబడితే ఆయన నీకు తోడుగా ఉంటాడు. ఏ సమయములో ఎవరిని ఎలా గద్దించాలో నీకు తెలియాలి! సంఘములో పొరపాట్లు జరుగుతున్నప్పుడు దైవజనునిగా నీవు వారిని గద్దించాలి! లేకపోతే వారు పాపము విషయములో భయము లేనివారిగా అయిపోతారు. వారి విషయములో నీవు దేవునికి లెక్క అప్పజెప్పాలి సుమా!

కాబట్టి ప్రియ పాఠకా! ప్రియ సేవకా! నీ ఇంటివారి స్థితి గమనించు! నీ సంఘమును గమనించు! లేకపోతే ఏలీ కుటుంబము వలె నీ కుటుంబము, ఏలీ పరిచర్య వలె నీ పరిచర్య మరణమునకు, శాపమునకు గురియౌతుంది. నీవు చేయునదేదైనా అది దేవుని మెప్పు పొందేలా, దేవుని మహిమ కొరకు చేయి! దేవుని ప్రేమ కలిగియున్న నీవు తప్పుల విషయములో నిర్లక్ష్యము చేయక; నిన్ను నీవు సరిచేసుకొంటూ, ఇతరులను సరిచేయుటకు ప్రయత్నించు! అప్పుడు నిన్నును, నీ బోధ వినువారిని రక్షించుకొంటావు!

– శ్రీమతి సులోచన పాల్

పునరుత్థాన సందేశం :

# ఓ మరణమా.... నీ ముల్లెక్కడ?

"అమ్మా... అమ్మా... ఈ తేనెటీగ చూడు!" అంటూ పరుగెత్తుకొంటూ వచ్చింది పాప వాళ్ళ అమ్మ దగ్గరకు! "గీ... గీ..." మంటూ వచ్చింది ఆ తేనెటీగ ఆ పాప వెంటే! తల్లి కౌగిలిలో చేరిన పాప భయముతో కళ్ళు మూసుకొంది! ఈలోగా తేనెటీగ ఆ పాపను కప్పిన తల్లి చేతులపై కుట్టింది. "అబ్బా!..." అంది తల్లి కొంచెం బాధతో! కాని, వెంటనే మరో చేతితో ఆ తేనెటీగను పట్టుకొంది!

"అమ్మా! నిన్ను కుట్టిందా?" అంటూ కళ్ళు తెరచింది పాప! "ఫరవాలేదమ్మా! ఇక ఈ తేనెటీగ నిన్ను కుట్టలేదు. ఇదిగో, దీనితో ఆడుకో!" అంటూ ఆ తేనెటీగను పాప చేతికివ్వబోయింది తల్లి! "బాబోయ్" అని చేయి వెనక్కి లాక్కొంది పాప!

"భయపడకమ్మా! నిన్ను కుట్టడానికి వచ్చిన ఈ తేనెటీగ నన్ను కుట్టింది. దాని ముల్లు నా శరీరంలో విరిగిపోయింది. ఇక ఈ తేనెటీగకు ముల్లు లేదు గనుక ఇకనుండి ఎవ్వరికీ ఏ హాని చేయలేదు. ఈ తేనెటీగలో తేనెయే గాని, ముల్లు లేదు" అంది తల్లి చిరునవ్వుతో!

ఓ మరణమా! నీ విజయమెక్కడ? ఓ మరణమా! నీ ముల్లెక్కడ? మరణపు ముల్లు పాపము. ఆ ముల్లు క్రీస్తు సిలువలో విరిచినాడు. "ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? మరణపు ముల్లు పాపము. పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే. అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక!" (I కొరింథీ 15:55-58).

మన పాపపు ముల్లు క్రీస్తు శరీరములో విరిగిపోయినందున మనకు అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందు రెండవ మరణము లేదు. పాపము ఇకమీదట మన మీద ప్రభుత్వము చేయదు. "మరణము యొక్క బలము గలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవిత కాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను" (హెబ్రీ 2:14-15). మరణమును, పాపమును జయించిన ప్రభువు మనకు జీవమును, పరలోకమును అనుగ్రహించును. హల్లెలూయ!

– యన్. జయపాల్

## పునరుత్థానుడైన ప్రభువును మొట్టమొదటిగా చూచిన

# మగ్దలేనే మరియ

"మగ్దలేనే మరియ వచ్చి – నేను ప్రభువును చూచితిని, ఆయన నాతో ఈ మాటలు చెప్పెనని శిష్యులకు తెలియజేసెను". (యోహాను 20:18)

బైబిలులో అనేకమంది మరియలు ఉన్నారు! యేసు ప్రభువును గర్భమున ధరించిన కన్యయైన మరియ (మత్తయి 1:18); ప్రభువు పాదాల వద్ద ఉత్తమమైన దానిని ఎన్నుకొన్న బేతనియ మరియ (లూకా 10:42); ఏడు దయ్యముల నుండి విడుదల పొందిన మగ్దలేనే మరియ (లూకా 8:2); క్లోపా భార్యయైన మరియ (యోహాను 19:25); మార్కు తల్లియైన మరియ (అపొ. కార్య. 12:12); రోమా క్రైస్తవురాలైన మరియ (రోమా 16:6).

ఈమె మగ్దాల అను ప్రాంతమునకు చెందిన స్త్రీ అయినందున మగ్దలేనే మరియ అని పిలువబడెను. ఈమె అందము, ఆస్తి, పేరు ప్రఖ్యాతులు కలిగిన స్త్రీగా కనబడుచున్నది. ఈమెను ఏడు దయ్యములు పట్టి పీడించుచుండగా, యేసుప్రభువుచే విడిపించబడిన స్త్రీగా ఈమె పేర్కొనబడినది (లూకా 8:2).

దేవుడు నివసించవలసిన హృదయములో పాపమునకు చోటిచ్చినందున అట్టివారి హృదయములు దయ్యాలకు నిలయాలుగా మారుచున్నవి. అనేకులు యేసుక్రీస్తు నామములో స్వస్థత పొంది, దయ్యముల నుండి విడుదల పొందిన తరువాత కూడా యేసుప్రభువును తమ హృదయములలో చేర్చుకొని, దేవుని వాక్యముతో హృదయాలు నింపుకొననందున వారిని విడిచి వెళ్ళిన అపవిత్రాత్మ మరి ఏడు దయ్యములతో మరల వచ్చుచున్నది.

"అపవిత్రాత్మ ఒక మనుష్యుని వదలిపోయిన తరువాత అది విశ్రాంతి వెదకుచు నీరు లేనిచోట్ల తిరుగుచుండును. విశ్రాంతి దొరకనందున – నేను వదలి వచ్చిన నా యింటికి తిరిగి వెళ్లుదుననుకొని వచ్చి, ఆ యింట ఎవరును లేక అది ఊడ్చి అమర్చియుండుట చూచి, వెళ్లి తన కంటె చెడ్డవైన మరి యేడు దయ్యములను వెంటబెట్టుకొని వచ్చును; అవి దానిలో ప్రవేశించి అక్కడనే కాపురముండును. అందుచేత ఆ మనుష్యుని కడపటి స్థితి మొదటి స్థితి కంటె చెడ్డదగును" (మత్తయి 12:43-45).

అట్టి స్థితిలో ప్రభువు ఆమెను విడిపించగా, అప్పటి నుండి మగ్దలేనే మరియ తన హృదయాన్ని, సమయాన్ని, ఆస్తిని దేవుని కొరకు వాడుట నేర్చుకొనెను.

యేసుక్రీస్తును వెంబడిస్తూ, ఆయన దివ్యబోధ వింటూ, పరిశుద్ధ జీవితము జీవిస్తూ, తనకు కలిగిన ఆస్తితో ఉపచారము చేయుచుండెను (లూకా 8:2,3).

పాప బంధకములలో నుండి ఒక వ్యక్తిని యేసుక్రీస్తు విడిపించినప్పుడు ఆ వ్యక్తి 'నేను నా సొత్తు కాను, విలువ పెట్టి కొనబడినవాడిని, గనుక నా దేహముతో దేవుని మహిమపరచాలి' (I కొరింథీ 6:19,20) అనే గ్రహింపు కలిగియుండాలి! ఈనాడనేకులు యేసుని నమ్ముకొన్న తరువాత ఇంకను వారి ఇష్టానుసారముగా జీవించుచు వారి ఆస్తిని, దేహాన్ని, సమయాన్ని కేవలం వారి సంపాదన కొరకు, లోకములో అభివృద్ధి కొరకు వాడుకొనుట ఎంత విచారకరము! అయితే మగ్దలేనే మరియ దేవుని మేలు పొందిన తరువాత ఆయన నీతిని, రాజ్యమును మొదట వెదకుట ప్రారంభించెను.

బైబిలును మనము పరిశీలించి చదివితే, యేసుక్రీస్తును వెంబడించిన స్త్రీలలో ఈమె పేరు మొదటిగా కనబడుతుంది! యేసును సిలువ వేసినప్పుడు యోహాను తప్ప మిగిలిన శిష్యులందరూ పారిపోయిరి గాని, ఈ మగ్దలేనే మరియ మరికొందరు స్త్రీలతో పాటు సిలువ యొద్ద ఉండెను (మార్కు 15:40). "నన్ను వెంబడింపగోరువాడు తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను" (మత్తయి 16:24) అన్న ప్రభువు మాట ఆమె గుర్తుంచుకొనెను. ఆయనను సమాధిలో పెట్టినప్పుడు ఆమె సమాధి దగ్గర ఉండెను (మత్తయి 27:61). నేను మరణము వరకు నీతో వస్తానని పేతురు అన్నాడే గాని కనీసం సమాధి యొద్దకు కూడా రాలేకపోయాడు. అయితే మగ్దలేనే మరియ సమాధి యొద్దకు వచ్చి, ఆయనను ఉంచిన చోటును చూచెను (లూకా 23:55).

మనుష్య కుమారుడు మూడవ దినమున లేచునను మాట శిష్యులు మరచిరి గాని మగ్దలేనే మరియయు, మరి కొందరు స్త్రీలును జ్ఞాపకముంచుకొని, ఆదివారము పెందలకడ లేచి సమాధి యొద్దకు వెళ్ళిరి. సమాధి తెరవబడియుండుట చూచి ఆశ్చర్యపడిరి. 'ఆయన ఇక్కడ లేడు, ఆయన లేచియున్నాడ'ని దూతలు చెప్పిన మాట విని వారందరూ వెళ్ళిపోయారు గాని; మరియ సమాధి బయట నిలిచి, సజీవుడైన క్రీస్తును చూచే వరకు నేను వెళ్ళనని ఏడ్చుచుండెను.

ఒకప్పుడు అల్పకాల పాపభోగం కొరకు, ఈ లోకం కొరకు ఆరాటపడిన మగ్దలేనే ఇప్పుడు తనను ప్రేమించి, రక్షించిన క్రీస్తు కొరకు ఆరాటపడి వెదకుచున్నది. ఆమె క్రీస్తును చూడాలని ఏడ్చుచున్నది. ఒక చిన్నబిడ్డ తల్లి కొరకు ఏడ్చినట్లు ఆమె క్రీస్తును చూడాలని ఏడ్చుచున్నది. పునరుత్థానుడైన క్రీస్తు ఆకాశమునకు ఆరోహణ మవ్వవలసి యుండగా; ఆమె ఏడ్పు విని, ఆమెను ఆదరించుటకు ఆమె యొద్దకు

వచ్చి–'అమ్మా, ఎందుకు ఏడ్చుచున్నావు? ఎవనిని వెదకుచున్నావు?' అని అడిగినప్పుడు, ఆయనను తోటమాలి అనుకొని – "నీవు ఆయనను మోసికొనిపోయిన యెడల ఆయనను ఎక్కడ ఉంచితివో నాతో చెప్పుము, నేను ఆయనను ఎత్తికొనిపోదునని చెప్పెను" (యోహాను 20:15). అయితే ఆయన 'మరియా' అని పిలువగా, ఆయన స్వరమును గుర్తుపట్టిన మరియ ఆయన పాదముల మీద పడబోయెను గాని – 'నేనింకను తండ్రి యొద్దకు ఎక్కిపోలేదు గనుక నన్ను ముట్టవద్ద'ని ప్రభువు చెప్పెను.

పునరుత్థానుడైన క్రీస్తును మొట్టమొదటిగా చూచినది ఈమెయే! ఆయన శిష్యులకు, ఆయన తల్లియైన మరియకు కూడా దొరకని ఈ ఆధిక్యత కడుగబడిన పాపిగా ఉన్న మరియకు దొరికినది. ఎందుకనగా ఒకప్పుడు తాను తన పాపమును ప్రేమించిన దానికంటె ఎక్కువగా ప్రభువు తనను ప్రేమించెనని ఎరిగి, ఆమె ప్రభువును ప్రేమించినది. అందువలననే కన్నీటితో వెదకుచున్న మరియకు పునరుత్థానుడైన ప్రభువు మొట్టమొదటగా కనబడెను. 'నేను లేచియున్నానని శిష్యులకు చెప్పుము' అని ప్రభువు మరియతో చెప్పెను. తన పునరుత్థాన సువార్తను ప్రకటించు భాగ్యమును మరియకిచ్చెను. మగ్దలేనే మరియ – 'నేను ప్రభువును చూచితిని, నేను ప్రభువును చూచితిని' అని అరుస్తూ, గంతులు వేయుచు అందరికీ తెలియజేసెను.

సాధారణంగా స్త్రీల నోట మాట దాగదని అందురు. ఆ బలహీనమైన నోటినే, బలమైన సువార్త ప్రకటన కొరకు వాడుటకు దేవుడు ఆశించి, ఆ భాగ్యమును మగ్దలేనేకు యిచ్చెను. గనుకనే బలహీనురాలైన మగ్దలేనే, కొనియాడబడిన మగ్దలేనే మరియగా మారెను.

– యన్. జయపాల్

## 'కల్వరి ప్రేమధార' పత్రిక ద్వారా మీరు ఆధ్యాత్మికంగా బలపడుతున్నారా?

అయితే మీరు పొందిన మేలులను గురించి మాకు తెలియజేయండి! ఈ పత్రిక క్రమముగా పొందగోరుచున్నారా? ఆ విషయాన్ని మీ పూర్తి చిరునామాతో తెలియ జేయండి! మీ వార్షిక విరాళమును క్రమముగా పంపి, పత్రిక పరిచర్య అభివృద్ధికి తోడ్పడండి!

మీలో కొందరికి పత్రిక కోరకపోయినా ఉచితముగానే పంపిస్తున్నాము! మీరు చదివి, దీవించబడితే చాలా సంతోషం! ఆ విషయము మీరు తెలియజేయకపోతే మాకు తెలియదు కదా! ఒకవేళ మీకు ఈ పత్రిక అవసరం లేకపోతే, ఆ విషయాన్ని దయచేసి తెలియజేయండి!

మీ యొద్ద నుండి ఎటువంటి సమాచారం లేకపోతే, మీరు చందాదారులు కాకపోతే ఇకమీదట ఈ పత్రికను మీకు నిలిపివేయుచున్నామని తెలియజేయుటకు చింతించుచున్నాము! గనుక 'కల్వరి ప్రేమధార' కావాలా? వద్దా? తెలియజేయండి!

- సర్క్యులేషన్ మేనేజర్

# మెమొరీ కార్డ్స్ & పెన్ డ్రైవ్స్

(60 గంటలు ఆడియో వీడియో పాటలు - ప్రసంగములతో నిండినవి!)

ఇప్పుడు మీ సెల్‌ఫోన్‌లలోను, కంప్యూటర్లలోను, ల్యాప్‌టాప్‌లలోను మరియు కార్లలోను వినుటకు, చూచుటకు అనుకూలంగా సిద్ధపరచబడినవి!

★ సందేశాలు సంగీతాలు - యెరూషలేము

(75 వర్తమానములు-50 పాటలు; 24 యెరూషలేము ప్రసంగాలు-30 పాటలు)

★ కల్వరి సునాద గీతములు - కుటుంబమును కట్టు సత్యములు

(100 పాటలు -50 వర్తమానములు; శ్రేష్ఠమైన 35 వీడియో వర్తమానములు)

★ మీకు తెలుసా? - మన్నా మనకు

(30 నిజ సంఘటనలు - 30 చారిత్రాత్మక విషయాలు; అనుదిన వర్తమానాలు)

కలిగిన నాణ్యమైన 16 GB మెమొరీ కార్డ్‌లు మరియు పెన్ డ్రైవ్‌లు సిద్ధముగా ఉన్నవి!
ఒక్కొక్క మెమొరీ కార్డ్/ పెన్ డ్రైవ్‌కు విరాళము రూ. 1,000/- (రిజిస్టర్డ్ పోస్ట్ ఖర్చు ఉచితం!)

# పాటల ప్రసంగముల CDలు

★ అర్పణ
★ ప్రార్థన
★ ఉత్సహించి సంతోషించుదము
★ అభిషేకం
★ సంతస క్రిస్మస్
★ అంకితం-వీక్షణ-ప్రక్షాళన-నిత్య నిబంధన
(రాజ్ ప్రకాష్ పాల్ గారి పాటలు)
★ Echoes of Calvary

ఈ ఏడు CDల కొరకు రిజిస్టర్డ్ పోస్ట్ ఖర్చుతో సహా రూ. 250/- పంపి, పొందగలరు!

# నూతన ప్రచురణలు

★ **కుటుంబమును కట్టు సత్యములు** (కుటుంబాలకు అవసరమైన వర్తమానాలు)
★ **కృపగల ఉపదేశములు** (విశ్వాసులకు అవసరమైన సందేశాలు)

ఈ రెండు పుస్తకముల కొరకు పోస్టు ఖర్చుతో సహా రూ. 280/- పంపి, పొందగలరు!

కావలసినవారు ఈ క్రింది చిరునామాకు మీ రుసుమును పంపించండి!
అయితే మీ అడ్రస్, వివరములు తప్పక తెలియజేయండి!

మా చిరునామా :

Dr. N. JAYAPAUL,
29, New Colony Road, Velachery, Chennai - 600 042.
మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నంబర్ – (0) 89 39 39 39 39

# కల్వరి దర్శనం టీ.వి. కార్యక్రమాలు మీకు ఆశీర్వాదకరంగా ఉన్నాయా?

ప్రతిరోజు ఉదయం 6:30 ని॥లకు మా మూవీస్‌లోను; రాత్రి 7:00 గం॥లకు శుభవార్తలోను, 8:00 గం॥లకు ఆరాధన లోను ప్రసారమగుచున్న కార్యక్రమాలు కొనసాగునట్లు ఈ పరిచర్యల ద్వారా మేలు పొందుచున్న మీరు ప్రార్థించండి! మీ విరాళములు పంపుట ద్వారా ఈ పరిచర్యలో పాలిభాగస్థులవ్వండి!

ప్రతిరోజు హిందీలోను మరియు తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీషు భాషలలో వారానికి ఒక కార్యక్రమం ప్రసారమగుచున్నవి! అంతేగాక కన్నడ, పంజాబీ, మరాఠీ, ఉర్దూ, రష్యన్ మొదలైన మరికొన్ని భాషలలో టెలివిజన్ కార్యక్రమాలు త్వరలో ప్రారంభించాలని ప్రార్థిస్తున్నాము!

ఇట్టి భారభరితమైన పరిచర్యలలో మీరు కూడా పాలిభాగస్థులగునట్లు రూ. 1,000/- లేక రూ. 10,000/- లేక ప్రభువు మిమ్మును ప్రేరేపించిన కొలది మీ విరాళములను, కానుకలను పంపి, దైవాశీస్సులు పొందండి!

M.O. ద్వారా, D.D. ద్వారా, చెక్కు ద్వారా లేక **ఇప్పుడు అందరికీ అందుబాటు లోనికి వచ్చిన Online Transaction ద్వారా మీ విరాళములు పంపించవచ్చు!**

మీరు ఆన్‌లైన్‌లో కల్వరి దర్శనం టీ.వి. పరిచర్యకు రుసుము పంపునపుడు దయచేసి క్యాష్ ట్రాన్స్‌ఫర్ చేయండి! ఒకవేళ మీరు క్యాష్ డిపాజిట్ చేస్తే, మీ వివరములను తప్పక ఎంటర్ చేయమని బ్యాంక్‌వారిని కోరండి!

మీరు ఎప్పుడు పంపారో, ఎంత పంపించారో అన్న విషయము ఫోన్ లేక ఇ-మెయిల్ లేక ఉత్తరము ద్వారా తెలియ జేయండి! అప్పుడు మీకు జవాబు యివ్వ డానికి సహకరించిన వారౌతారు!

**ONLINE వివరములు :**

## Andhra Bank

**Name: JAYAPAUL FOUNDATIONS**
**Current A/c No: 20721110000229**
**I.F.S. Code No: ANDB0002072**
**Branch: Kodambakkam, Chennai-24.**

## State Bank of India

**Name: JAYAPAUL FOUNDATIONS**
**S.B. A/c No: 30699437837**
**I.F.S. Code No: SBIN0001444,**
**Branch: Kodambakkam, Chennai-24.**

## ICICI Bank

**Name: JAYAPAUL FOUNDATIONS**
**Current A/c No: 021205006901**
**I.F.S. Code No: ICIC0000212**
**Branch: Santhome, Chennai.**

ఇంకా వివరములు కావాలంటే **(0) 89 39 39 39 39** నంబర్‌కు ఫోన్ చేయండి! లేక మీ పేరు, సెల్ నంబర్, విషయము ఈ సెల్ నంబర్‌కు SMS చేయండి!

**T.V. పరిచర్యకు మీ విరాళములు M.O.లు, D.D.ల ద్వారా పంపుటకు మా చిరునామా :**

**JAYAPAUL FOUNDATIONS,**
**29, NEW COLONY ROAD,**
**VELACHERY, CHENNAI-600042**

**Cell : (0) 89 39 39 39 39**
**Website : www.jayapaul.org**
**E-mail : Enquiry@jayapaul.com**

*Published and Edited by* : **N. JAYAPAUL,** 105, Ramanayakan Street, Nungambakkam, Chennai - 600 034.
Printed by : R. Veera Raghavulu at Padmalaya Printers, 8/17, Manali Road, Chennai - 600 021. *Editor* : **N. Jayapaul**

# దయచేసి గమనించండి! సహకరించండి!

**ప్రభువునందు ప్రియమైన కల్వరి ప్రేమధార పాఠకులకు విజ్ఞప్తి!**

★ దయచేసి మీరు M.O.లు పంపునప్పుడు మీ పూర్తి చిరునామాను ఇంగ్లీష్ క్యాపిటల్ లెటర్స్‌లో (పెద్ద అక్షరాలతో) స్పష్టంగా వ్రాయండి! మీరు పంపే రుసుము టి.వి. పరిచర్యకా? పత్రికకా? పుస్తకములు/ CDలకా/ మెమొరీకార్డ్‌లకా/ పెన్‌డ్రైవ్‌లకా అనేది వ్రాయటం మరువకండి! అంతేకాక మీ ఫోన్‌నంబర్‌ను కూడా తెలియ జేయండి! మరియు మీ M.O.లు మాకు చేరి, మీరు కోరినవాటిని పంపుటకు కనీసం 10 నుండి 15 రోజులు పడుతుందని గుర్తించండి!

★ మీ అడ్రస్‌లో మార్పు ఉన్నా, ఒకటి కంటె ఎక్కువ పత్రికలు వస్తున్నా; ఏ ఏ పేర్లతో వస్తున్నాయో దయచేసి వివరంగా ఒక ఉత్తరముపై వ్రాసి మాకు తెలియజేయండి!

★ పత్రిక విషయము, రుసుము పంపిన విషయము ఇంకా ఇతర వివరముల కొరకు మీరు ఫోన్ చేసినప్పుడు దయచేసి ఆఫీస్ నంబర్ **(0) 89 39 39 39 39** కి ఆఫీసు సమయంలో (ఉదయం 10:00 గం॥ల నుండి సాయంత్ర 5:00 గం॥ల వరకు) మాత్రమే చేయండి!

★ మీ అడ్రస్సులన్నిటిని ఎప్పటికప్పుడు కంప్యూటర్‌లో సరిజేయుచున్నాము గనుక మీ చిరునామాను వివరంగా అనగా మీ పేరు, ఇంటి నంబరు, వీధి పేరు, ఊరు, పోస్టు, మండలము, జిల్లా మరియు పోస్టల్ పిన్‌కోడ్ నంబర్‌తో సహా తెలియ జేయండి! మరియు మీ ఫోన్ నంబర్‌ను కూడా తెలియజేయండి!

★ మీ విరాళములను "JAYAPAUL FOUNDATIONS" పేరున మాత్రమే పంపండి!

★ మా విరాళములు ఎలా పంపాలి అని మీలో కొందరడుగుచున్నారు! మీరు ఎలాగైనా పంపించవచ్చు! అనగా పోస్టాఫీస్‌కు వెళ్ళి M.O. చేయవచ్చు! మరియు చెక్కు ద్వారా లేక D.D. ద్వారా కూడా మీ విరాళము పంపవచ్చు! కొంచెం పెద్ద మొత్తమైతే Online ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు!

★ ఒకవేళ మీరు క్యాష్ రూపంలో ఆన్‌లైన్ ద్వారా పంపాలనుకొంటే మీ యొక్క వివరములు ఎంటర్ చేయమని బ్యాంక్ వారిని కోరండి! అంతేగాక, మీరు ఏ బ్యాంక్‌లో, ఎంత పంపారో, ఏ రోజు పంపారో అన్న విషయాలు S.M.S. ద్వారా లేక ఉత్తరము ద్వారా తెలియజేయండి! అప్పుడు మీకు రసీదులు పంపుటకు మీరు సహకరించినవారౌతారు!

**– ఎడిటర్**

**మా చిరునామా :**


**Dr. N. JAYAPAUL,**
**29, NEW COLONY ROAD,**
**VELACHERY,**
**CHENNAI-600 042.**

**Cell : (0) 89 39 39 39 39**
**website : www.jayapaul.org**
**E-mail: Enquiry@jayapaul.com**

# కల్వరి దర్శనం టి.వి కార్యక్రమాలు వీక్షిస్తున్నారా!

## ప్రతి రోజు - Every Day

**మార్చి 18వ తేది నుండి ఇకమీదట మా మ్యూజిక్‌లో కాక**

**స్టార్ మా మూవీస్‌లో ఉ॥ 6:30 గం॥లకు ప్రసారమగును**

(టాటాస్కై-1430, ఎయిర్‌టెల్ - 897, రిలయన్స్ - 837, వీడియోకాన్ - 707, సన్ - 168.)

**శుభవార్త టి.వి.లో రాత్రి 7.00 గం॥లకు**

(వీడియోకాన్ - 746, టాటాస్కై - 771, రిలయన్స్ - 733, డిష్ టి.వి - 934, సన్ - 714, ఎయిర్‌టెల్ - 941)

**ఆరాధన టి.వి.లో రాత్రి 8.00 గం॥లకు**

ప్రతిరోజు రాత్రి (Mid Night) 12.30 ని॥లకు (రిలయన్స్ - 734)

(వీడియోకాన్ - 742, టాటాస్కై - 1463, రిలయన్స్ - 734, ఎయిర్‌టెల్ - 944)

**శుభసందేశ్ (హిందీ) టి.వి.లో రాత్రి 7.30 గం॥లకు**

(ఎయిర్‌టెల్ - 694)

**జీ బంగ్లాలో (బెంగాలి) ప్రతి శుక్రవారం సా॥ 6:30 నుండి 7:00 గం॥ల వరకు**

(ఎయిర్‌టెల్ - 703, డిష్ టి.వి. 1409)

**హార్వెస్ట్ ఛానల్‌లో (మలయాళం)**

ప్రతి సోమవారం మ॥ 3:30 నుండి 4 గం॥ల వరకు

(ఎయిర్‌టెల్ - 872)

**నంబిక్కై (తమిళం) టి.వి.లో సోమవారం నుండి శుక్రవారం వరకు**

(ఎయిర్‌టెల్ - 817, టాటాస్కై - 1575)

ప్రతిరోజు రాత్రి 7 గం॥ల నుండి 7:30 వరకు & ఉ॥ 11 గం॥ల నుండి 11:30 వరకు

**కనాల్ 10 ఛానల్‌లో**

ప్రతి సోమవారం & గురువారం ఉ॥ 11:30 & రాత్రి 8:30 కు (హిందీ)

YouTube Dr.Jayapaul 9884707779

**గుడ్‌ఫ్రైడే మరియు ఈస్టర్ ఆరాధనలు**

గుడ్‌ఫ్రైడే ఆరాధన : 19 ఏప్రిల్ ఉ॥ 9 నుండి మ॥ 2 వరకు

ఈస్టర్ ఆరాధన : 21 ఏప్రిల్ ఉ॥8 నుండి మ॥ 1 వరకు

చిరునామా గమనించండి :

ఐశ్వర్యమహాల్ 151, M.M.D.A బస్‌స్టాప్ దగ్గర,

అరుంబాక్కం, చెన్నై, సెల్ : 9100100888

Bus No: D70, M70, C 70, 170, 570, 27 C etc...

ఈ ఆరాధనలు కల్వరిదర్శన్‌లో కాక ఒక ఆరాధనగా ఐశ్వర్యమహాల్ నందు జరుగును